


# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక




సంపుటి: 4 సంచిక: 298, పేజీలు - 08

ఆదివారం, మార్చి 16, 2025 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

### కాంగ్రెస్ హయాంలో జైలు జీవితం

## అనుభవించా

**- పోలీసులతో దెబ్బలు కూడా తిన్నా**



**డిస్పూర్ (ప్రశ్న న్యూస్)** అస్సాంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో తాము చాలా సమస్యలు ఎదుర్కొన్నామని కేంద్ర హోంమంత్రి అమిత్ షా తెలిపారు. ముఖ్యంగా తానప్పుడు విద్యార్థిగా ఉన్నానని ఓ ఆందోళన కార్యక్రమంలో పాల్గొనడంతో కాంగ్రెస్ సర్కారు తమను అరెస్ట్ చేయించిందని చెప్పుకొచ్చారు. మొత్తంగా ఏడు రోజులు జైల్లో ఉంచి పోలీసుల చేత భౌతిక దాడులు చేయించిందని వివరించారు. ఈ క్రమంలోనే తాను జైలు భోజనం చేసినట్లు వెల్లడించారు.అస్సాంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు తాను అనేక నిర్బంధాలను ఎదుర్కొన్నానని కేంద్ర హోంమంత్రి అమిత్ షా తెలిపారు. డెర్గావ్‌లోని లచిత్ బర్ఫుకాన్ పోలీసు అకాడమీ ప్రారంభోత్సవం సందర్భంగా శనివారం తన విద్యార్థి జీవితాన్ని గుర్తు చేశారు. ముఖ్యంగా అస్సాం ముఖ్యమంత్రిగా హితేశ్వర్ సైకియా ఉన్నప్పుడు కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉందని ప్రధాన మంత్రిగా ఇందిరా గాంధీ ఉన్నారని చెప్పుకొచ్చారు.అయితే అప్పుడు అమిత్ షా విద్యార్థిగా ఉండగా ప్రధాని ఇందిరా గాంధీకి

2లో..

### కేసీఆర్ వందేళ్లు

## ప్రతిపక్షంలోనే ఉండాలి

**- బీఆర్ఎస్ నేతలపై సీఎం రేవంత్ ఫైర్**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** భారత రాజ్యాంగ స్ఫూర్తితోనే మనము ఆ వ్యవస్థలను నడుపుతున్నామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. శాసనసభలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ ప్రసంగించారు. 2022 బడ్జెట్ సమావేశాల్లో గత ప్రభుత్వం గవర్నర్ ప్రసంగం లేకుండానే సమావేశాలు నిర్వహించారని.. మహిళా గవర్నర్ ను అవమానించేలా వ్యవహరించారని సీఎం విమర్శించారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత వ్యవస్థలను సంస్థలను గౌరవించుకుంటూ ముందుకు వెళుతున్నామన్నారు.

#### అజ్ఞానాన్నే విజ్ఞానం అనుకుంటున్నారు

సీనియర్లమని, పదేళ్ల మంత్రులుగా చేసినమని చెప్పుకునేవాళ్లు గవర్నర్ ప్రసంగాన్ని తప్పుబట్టారని వాళ్లు వారి అజ్ఞానాన్నే తమ విజ్ఞానమని అనుకుంటున్నారని విమర్శలు గుప్పించారు. మంత్రివర్గం ఆమోదం పొందిన అంశాలనే గవర్నర్ తమ ప్రసంగంలో వినిపించారన్నారు. ఎలక్షన్ మేనిఫెస్టోలోని అంశాలను ప్రభుత్వంలో అమలు చేస్తున్నామన్నారు. మేం అమలు చేసే వాటినే మంత్రివర్గం ఆమోదించి గవర్నర్ ప్రసంగంలో పొందుపరిచామని సీఎం చెప్పారు. అధికారంలో ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వమే గవర్నర్ ప్రసంగం కాంగ్రెస్ ప్రభుత్వం విధానాలకు వ్యతిరేకంగా ఉండదన్నారు. పదేళ్లు పాలించినవారు మంత్రివర్గం ఆమోదం లేకుండానే గవర్నర్ ప్రసంగంలో పొందుపరిచారా అంటూ ప్రశ్నించారు. వాళ్లకు గవర్నర్ పై గౌరవం లేకనే మహిళను అవమానించారన్నారు. ఇది ప్రజా ప్రభుత్వం మేం రాజ్యాంగబద్ధంగా వ్యవస్థను గౌరవిస్తామన్నారు.

#### ఆ ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే

సభ్యులు ప్రస్తావించిన అంశాలన్నీ దృష్టిలో పెట్టుకుంటామని వారి సూచనలు తీసుకునేందుకు మాకు ఎలాంటి అభ్యంతరం లేదన్నారు. పదేళ్ల విధ్వంసం, నియంతృత్వాన్ని పారద్రోలి ప్రజలు మార్పును కోరుకున్నారు అందుకే ప్రజల ఆశీర్వాదంతో మేం ఇక్కడ ఉన్నామన్నారు. తెలంగాణ ప్రజలు 70 శాతం వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారని భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి కోసమే గతంలో తెలంగాణలో పోరాటాలు జరిగాయని సీఎం రేవంత్ తెలిపారు. భూమి తెలంగాణ ప్రజల ఆత్మగౌరవమని ఆయన స్పష్టం చేశారు. రైతులకు రూ.20624 కోట్లు రుణమాఫీ చేసిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని.. రైతులు ఆత్మగౌరవంతో బ్రతికేలా చేసిన ఘనత మాదేనని ముఖ్యమంత్రి అన్నారు.

#### రైతు భరోసాను పెంచిన ఘనత మాదే

ఎన్నికలను అడ్డు పెట్టుకుని ఆనాటి ప్రభుత్వం రైతు బంధు ఎగ్గొడితే మేం అధికారంలోకి వచ్చిన మొదటి మూడు నెలల్లో రూ. 7625 కోట్లు రైతు బంధు రైతుల ఖాతాల్లో వేసింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని వెల్లడించారు. రైతు భరోసాను రూ. 12 వేలకు పెంచిన ఘనత కాంగ్రెస్ సర్కారుదేనని తెలిపారు. భూమిలేని నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ద్వారా ప్రతి కుటుంబానికి రూ. 12 వేలు అందిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యాపార సంస్థ కాదని

2లో..

### తెలంగాణ అసెంబ్లీలో

## పల్లా వర్సెస్ భట్టి

- కాంగ్రెస్ సర్కారు అహంకారంతో వ్యవహరిస్తోందన్న పల్లా
- వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలంటూ భట్టి కౌంటర్
- మహిళా వర్సిటీని ఏనాడైనా సందర్శించారా అంటూ ప్రశ్న

2లో..



## కేంద్రంపై ఉమ్మేస్తే.. ఆకాశంపై ఉమ్మేసినట్టే

**- కాంగ్రెస్, బీఆర్ఎస్ నాటకాలు ఆడుతున్నాయన్న బండి**

2లో..



## కేసీఆర్ రూ.57 లక్షలు జీతం తీసుకున్నారు

**- కుటుంబ సభ్యులతోనే ఆయనకు ప్రాణహాని**

2లో..



### కులగణనపై మాయావతి

## కీలక సూచన

- దేశంలో కులగణన చేయాలని ఎన్డీయే ప్రభుత్వానికి డిమాండ్
- సమగ్ర అభివృద్ధి కోసం జనగణన అవసరమని వ్యాఖ్య

2లో..





### అక్టోబర్ 2 తర్వాత

## హెలికాప్టర్ ఎక్కడైనా దిగొచ్చు

**- చంద్రబాబు వార్నింగ్ మెసేజ్**

- పశ్చిమగోదావరి జిల్లా తణుకులో పర్యటించిన ముఖ్యమంత్రి
- ఎన్టీఆర్ పార్క్ వద్ద పారిశుద్ధ్య కార్మికులతో ముఖాముఖి
- తణుకు కూరగాయల హోల్‌సెల్ మార్కెట్‌ను పరిశీలించిన సీఎం



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ముఖ్యమంత్రి చంద్రబాబు పశ్చిమగోదావరి జిల్లా తణుకులో పర్యటించారు. అక్కడ స్వచ్ఛాంధ్రప్రదేశ్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. నూలి గ్రౌండ్స్‌లో వివిధ వర్గాలతో ఆయన సమావేశమయ్యారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడారు. ఈ సందర్భంగా అధికారులకు స్వీట్ వార్నింగ్ ఇచ్చారు. పరిసరాల పరిశుభ్రత కోసం రాష్ట్రంలో 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని అన్నారు. మార్చిలో ప్రారంభించిన ఈ కార్యక్రమంతో 9 నెలల్లో అన్ని ప్రాంతాలు శుభ్రంగా ఉండాలని అభిప్రాయపడ్డారు. అక్టోబర్ 2 నుంచి రాష్ట్రంలో ఎక్కడైనా పర్యటించేందుకు రెడీ అవుతున్నానని తెలిపారు. తన టూర్ గురించి రెండు గంటల ముందే రివీల్ చేస్తానని

2లో..

### నేను ఎప్పుడూ హిందీని

## వ్యతిరేకించలేదు

**- హిందీని తప్పనిసరి చేయడాన్ని మాత్రమే వ్యతిరేకించాను**




**అమరావతి** జాతీయ, సాంస్కృతిక సమైక్యతను సాధించడంలో భాషను బలవంతంగా రుద్దడం లేదా గుడ్డిగా వ్యతిరేకించడం రెండూ సహాయపడవని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. తాను హిందీ భాషకు వ్యతిరేకం కాదని, దానిని తప్పనిసరి చేయడాన్నే వ్యతిరేకించానన్నారు. జాతీయ విద్యా విధానం-2020లో హిందీని తప్పనిసరి చేయనప్పుడు, బలవంతంగా రుద్దుతున్నారంటూ అసత్య కథనాలు వ్యాప్తి చేయడం ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నమని ఆయన విమర్శించారు.

2లో..

### జగదీశ్ రెడ్డి సస్పెన్షన్ పై పునరాలోచించండి

**- స్పీకర్‌కు బీఆర్ఎస్ రిక్వెస్ట్**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా స్పీకర్ గౌరవాన్ని కించపరిచేలా వ్యాఖ్యానించారంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డిని సభ నుంచి సస్పెండ్ చేసిన సంగతి తెలిసిందే. ఈ బడ్జెట్ సెషన్ మొత్తానికి ఆయనను సస్పెండ్ చేశారు. ఈ నేపథ్యంలో సభ

2లో..

## డీలిమిటేషన్‌తో సీట్లు తగ్గుతాయనేది వట్టి మాటే

- త్రిభాషా విధానం కొత్తదేమీ కాదన్న కిషన్ రెడ్డి
- హిందీని బలవంతంగా రుద్దుతున్నారని అబద్ధపు ప్రచారం చేస్తున్నారని ఆవేదన
- పునర్విభజనతో సీట్లు తగ్గవన్న కిషన్ రెడ్డి



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తమిళ భాషలో తీసిన సినిమాలు హిందీలోకి డబ్ చేసి నిర్మాతలు కోట్లాది రూపాయలు సంపాదిస్తున్నారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. త్రిభాషా విధానం దేశంలో కొత్తదేమీ కాదని ఆయన గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం

2లో..

## కోటరీ వదలదు, కోట కూడా మిగలదు



**- జగన్‌పై మరోసారి విజయసాయిరెడ్డి సెటైర్లు**

**అమరావతి** వైఎస్ఆర్‌సీపీ నుంచి బయటకు వచ్చేసిన విజయసాయిరెడ్డి తాను రాజకీయాలకు దూరం అంటున్నారుకానీ ఆయన తరచూ రాజకీయ ప్రకటనలు చేస్తున్నారు. తాజాగా మరోసారి ఆయన జగన్ కోటరీపై విమర్శలు చేశారు. జగన్ పేరు పెట్టకుండా గతంలో తాను చేసిన కోటరీ విమర్శలకు కొనసాగింపుగా సోషల్ మీడియాలో ప్రకటన చేశారు.

#### రాజుల కథ చెప్పిన విజయసాయిరెడ్డి

పూర్వకాలంలో మహారాజులు కోటల్లో ఉండేవారు. కోటలో ఉన్న రాజుగారి చుట్టూ కోటరీ ఉండేదని ప్రజలు ఎన్ని కష్టాలు పడుతున్నా, రాజ్యం ఎలా ఉన్నా ఆ కోటరీ ఏం చేసేదంటే, ఆహా రాజా! ఓహో రాజా అంటూ

2లో..

### రేవంత్ రెడ్డి చేసిందే

## ఆయనకు తిరిగి వచ్చింది

- భారతదేశంలో కర్మ సిద్ధాంతాన్ని బలంగా నమ్ముతామన్న కవిత
- కేసీఆర్ మీద చేసిన వ్యాఖ్యలకు ఆయన క్షమాపణ చెప్పాలని డిమాండ్

2లో..



## రెండో సారీ నేనే ముఖ్యమంత్రి

- మీడియాతో రేవంత్ రెడ్డి చిట్ చాట్
- పథకాల లబ్ధిదారులే మా ఓటర్లు అని స్పష్టం
- స్ట్రెచర్ కాదు.. స్టేట్ ఫ్యూచరే ముఖ్యమన్న సీఎం



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో రాజకీయ పరిస్థితులు ఆసక్తికరంగా మారుతున్నాయి. అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి సర్కార్ మీద సందర్భం దొరికిన ప్రతిసారీ ప్రతిపక్షాలు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పిస్తూనే ఉన్నాయి. విపక్ష నేతలు చేసే విమర్శలకు కాంగ్రెస్ పార్టీ నేతలు అంతే ధీటుగా సమాధానం చెప్తున్నారు. ముఖ్యంగా ఛాన్స్ దొరికిన ప్రతిసారీ సీఎం రేవంత్ రెడ్డి తన నోటికి గట్టిగానే పని చెప్తున్నారు. ఈ నేపథ్యంలో శనివారం జరిగిన అసెంబ్లీ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. సుమారు రెండున్నర గంటల పాటు ప్రసంగించిన రేవంత్ రెడ్డి చాలా విషయాలు ప్రస్తావించటంతో

2లో..

# కేసీఆర్ వందేళ్లు ప్రతిపక్షంలోనే ఉండాలి

ఆనాటి ప్రభుత్వం వడ్లు కొనుగోలు చేయలేదని.. వరి వేస్తే ఉరే అని మాట్లాడారన్నారు. కానీ మేం ధాన్యం కొనుగోలు చేసి రూ.1206 కోట్లు సన్న వడ్లకు బోనస్ అందించామని సీఎం రేవంత్ పేర్కొన్నారు. కాళేశ్వరం లేకుండానే రైతులు రూ.1 కోటి 56 లక్షలు మెట్రిక్ టన్నుల ధాన్యం పండించారన్నారు.

### అది నిజం కాదా

రైతు కమిషన్ ఏర్పాటు చేసి రైతుల సమస్యలు పరిష్కరించే ప్రయత్నం చేస్తున్నామన్నారు. పోరాటాలు చేశామని చెప్పుకునే వారు ఆనాడు చంద్రబాబుకు మోకరిల్లి 299 టీఎంసీలు చాలని సంతకం పెట్టి తెలంగాణకు శాశ్వత మరణ శాసనం రాసింది వాళ్లు కాదా అంటూ రేవంత్ ప్రశ్నించారు. మేం అధికారంలోకి రాగానే కేంద్రంను కలిసి నీళ్ల కోసం కొట్లాడామన్నారు. వైఎస్ ఆశీర్వాదంతో కేంద్ర మంత్రి అయిన కేసీఆర్ పోతిరెడ్డిపాడు పొక్కను పెద్దది చేస్తుంటే చూస్తూ ఊరుకున్నది నిజం కాదా తెలంగాణ జిల్లాలను వలస జిల్లాలుగా మార్చి రైతులను పొట్టన పెట్టుకుంది వీళ్లు కాదా ఆనాడు వీళ్లు సహకరించకపోతే పోతిరెడ్డి పాడు పొక్క పెద్దదయ్యేదా అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశ్నించారు.

### కమీషన్లకు కక్కుర్తి పడి

కేసీఆర్ కాంట్రాక్టర్లు ఇచ్చిన కమీషన్ల కోసం కక్కుర్తి పడి జూరాలను రెండు టీఎంసీ ల నుంచి ఒక టీఎంసీకి తగ్గించి నీళ్లను శ్రీశైలంకి పంపించడం వల్ల ప్రాజెక్టును పూర్తి చేసినా నీళ్లు ఇవ్వలేని పరిస్థితి దాపురించిందన్నారు.ఎస్ఎల్బీసీని నాలుగేళ్లల్లో పూర్తి చేయాల్సింది పదేళ్లయినా పూర్తి చేయకుండా నల్గొండకు అన్యాయం చేసింది నిజం కాదా అంటూ పేర్కొన్నారు. ఇప్పుడు జరిగిన ఎస్ఎల్బీసీ ప్రమాదానికి, ఎనిమిది మంది చావుకు కారణం మీరు కాదా అంటూ ఆరోపించారు. కృష్ణా పరివాహక ప్రాంతంలో పదేళ్లలో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులను ఎందుకు పూర్తిచేయలేదని ఆయన ప్రశ్నించారు. మా ప్రశ్నలకు సంధానం ఇవ్వాల్సి వస్తుందని నేడు సభ నుంచి వెళ్లిపోయారన్నారు. 15 నెలల్లో కేసీఆర్ సభకు కేవలం రెండుసార్లు మాత్రమే వచ్చారని ప్రభుత్వ జీతభత్యాలు తీసుకుని ప్రజలను వారి కర్మకు వదిలేసిన నాయకుడు కేసీఆర్ అంటూ మండిపడ్డారు.

### ఆ సవాల్‌కు కేసీఆర్ సిద్ధమా

ఎస్ఎల్బీసీ, డిండి పూర్తి చేసి ఉంటే నల్గొండ కష్టాలు తీరేది కదా అంటూ పేర్కొన్నారు. కేసీఆర్ ఏ రోజు వస్తే ఆరోజు కృష్ణా జలాలపై చర్చ పెడదామన్నారు. లెక్కలతో సహా నిరూపించడానికి మేం సిద్ధంగా ఉన్నామన్నారు. మాది తప్పయితే బీఆర్ఎస్ నాయకులకు క్షమాపణ చెప్పడానికి సిద్ధంగా ఉన్నామని ఈ సవాల్ కు కేసీఆర్ సిద్ధమా అంటూ సీఎం రేవంత్ ఛాలెంజ్ చేశారు. రోజులు 10 టీఎంసీలు తరలించుకుపోయే ప్రాజెక్టులు పక్క రాష్ట్రం నిర్మిస్తుంటే కేసీఆర్ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించారన్నారు. ఒక సామాన్య రైతు గ్రీన్ ట్రిబ్యునల్ కు వెళితే విధి లేని పరిస్థితుల్లో ఆనాటి ప్రభుత్వం ఇంప్లీడ్ అయిందన్నారు. రోజమ్మ రొయ్యల పులుసు తిని విశ్వాసం చూపిన కేసీఆర్ రాజకీయ భిక్ష పెట్టిన పాలమూరును పడావు పెట్టారన్నారు.

### కేసీఆర్ వందేళ్లు ప్రతిపక్షంలోనే ఉండాలి

కేసీఆర్ వద్ద ఉన్న కుర్చీని నాలుగు కోట్ల మంది గుంజుకుని నన్ను కూర్చోబెట్టారన్న రేవంత్ చంద్రశేఖరరావు వద్ద తీసుకోవడానికి ఇంకేముందన్నారు. వారి వద్ద ఉన్నది ప్రధాన ప్రతిపక్ష హోదా అని ఆ హోదా కేటీఆర్, హరీష్ రావుకు కావాలన్నారు. తప్పుడు మాటలను తనపై ఆపాదిస్తున్నారు కేసీఆర్ వందేళ్లు ఆయురారోగ్యాలతో ప్రతిపక్షంలోనే ఉండాలన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రైతులకు జరిగిన సంక్షేమం, అభివృద్ధిపై చర్చకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు.

# కాంగ్రెస్ హయాంలో జైలు జీవితం అనుభవించా

వ్యతిరేకంగా విద్యార్థులు అంతా కలిసి ఆందోళన చేసినట్లు తెలిపారు. ఈక్రమంలోనే పోలీసులు రంగ ప్రవేశం చేసి విద్యార్థులను అరెస్ట్ చేశారని అమిత్ షా వెల్లడించారు. అందులో తాను కూడా ఉండగా 7 రోజుల పాటు జైల్లో పెట్టారని పేర్కొన్నారు. తన పట్ల పోలీసులు చాలా కఠినంగా వ్యవహరించారని తనపై భౌతిక దాడులకు కూడా పాల్పడ్డారని స్పష్టం చేశారు. సైకియా అస్సాంకు కాంగ్రెస్ తరఫున రెండు సార్లు సీఎంగా పని చేశారని ఆ సమయంలో అనేక ఇబ్బందులు పడ్డట్లు అమిత్ షా పునరుద్ఘాటించారు.అంతేకాకుండా కాంగ్రెస్ అధికారంలో ఉన్నన్ని రోజులు అస్సాంలో శాంతికి ఏమాత్రం కృషి చేయలేరని తెలిపారు. తాము అధికారంలోకి వచ్చిన 10 సంవత్సరాల్లో రాష్ట్రంలో శాంతి భద్రతలు మెరుగు అయ్యాయని 10 వేల మంది యువత ఆయుధాలను వీడి జన జీవన స్రవంతిలో కలిపిపోయారని పేర్కొన్నారు. అంతేకాకుండా పోలీసు అకాడమీకి లచినత్ బర్ఫుకన్ పేరు పెట్టిందుకు ప్రస్తుత ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మకు కృతజ్ఞతలు తెలిపారు. మొఘలులకు వ్యతిరేకంగా నిలిచిన పోరాట యోధుడు లచిత్ బర్ఫుకన్ చరిత్ర అస్సాం ప్రజలకు మాత్రమే కాకుండా దేశప్రజలు అందరికీ తెలియాల్సిన అవసరం ఉందన్నారు.

# కులగణనపై మాయావతి కీలక సూచన

లక్నో (ప్రశ్న న్యూస్) దేశంలో కులగణన చేపట్టాలని ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, బీఎస్పీ అధినేత్రి మాయావతి డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఈ దిశగా చర్యలు తీసుకోవాలని ఆమె అన్నారు. కాన్షీరామ్ జయంతి సందర్భంగా 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేసిన ఆమె కులగణన చేయాలని పునరుద్ఘాటించారు. సమగ్ర అభివృద్ధి కోసం జనగణన అవసరమని ఆమె అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం దీనిని విస్మరించకూడదని పేర్కొన్నారు. కులగణన చేయకుంటే అది సుపరిపాలన కాబోదని ఆమె రాసుకొచ్చారు. కులగణన చేయకపోవడంపై ఒక పార్లమెంటరీ కమిటీ కూడా అసంతృప్తిని వ్యక్తం చేసిందని గుర్తు చేశారు. ఉత్తరప్రదేశ్‌లో 80 శాతం మంది బహుజనులు ఉన్నారని, ఇలాంటి చోట్ల కులగణన చాలా ముఖ్యమని పేర్కొన్నారు. మరో ట్వీట్‌లో మాయావతి తనను తాను ఉక్కు మహిళగా పేర్కొన్నారు. ఉక్కు మహిళ నాయకత్వంలోని బీఎస్పీ మాటల కంటే చేతలకు ఎంతటి విలువను ఇస్తుందో ఉత్తరప్రదేశ్ ప్రజలకు తెలుసని అన్నారు.

## డీలిమిటేషన్‌తో సీట్లు

# తగ్గుతాయనేది వట్టి మాటే

బలవంతంగా హిందీని రుద్దుతోందని అబద్ధపు ప్రచారం చేస్తున్నారని, ఎవరి పైనా హిందీని రుద్దే ప్రయత్నం చేయడం లేదని స్పష్టం చేశారు. ఏ భాష కావాలంటే ఆ భాషలో చదువుకునే అవకాశం ఉందని తెలిపారు. భాష పేరుతో దేశాన్ని విభజించడం సరికాదని ఆయన అన్నారు.నియోజకవర్గాల పునర్విభజన అంశంపై కూడా కిషన్ రెడ్డి స్పందించారు. ముఖ్యమంత్రిగా ఏం చేశాడో చెప్పి స్టాలిన్ తమిళ ప్రజలను ఓట్లు అడగాలని సూచించారు. తమిళనాడులో ఆయన ఏమీ చేయలేదని, అందుకే భాష, నియోజకవర్గాల పునర్విభజన అంశాలపై దుష్ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. డీలిమిటేషన్‌తో దక్షిణాదిలో సీట్లు తగ్గుతాయనేది వట్టి మాటేనని అన్నారు.కిషన్ రెడ్డి రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్‌తో కలిసి కిషన్ రెడ్డి నేడు బేగంపేట రైల్వే స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం వివిధ రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేస్తోందని అన్నారు.
రైల్వేలో విప్లవాత్మక మార్పులు వస్తున్నాయని తెలిపారు. బేగంపేట రైల్వే స్టేషన్‌లో మరో పది శాతం పనులు పూర్తి కావాల్సి ఉందని, త్వరలో ప్రారంభిస్తామని వెల్లడించారు. విమానాశ్రయం తరహాలో రైల్వే స్టేషన్‌ను అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. రూ. 26.55 కోట్లతో మొదటి విడత పనులు జరుగుతున్నట్లు తెలిపారు. మరో రూ. 12 కోట్ల నిధులతో రెండో విడత పనులు పూర్తి చేస్తామని వెల్లడించారు.ప్రయాణికులకు ఇబ్బందిలేకుండా దశలవారీగా అభివృద్ధి పనులు పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. ఒకప్పుడు రైల్వే స్టేషన్‌కు రావాల్సి వస్తే ముక్కు మూసుకొని వచ్చేవారమని, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛ రైల్వే స్టేషన్ పేరుతో ఎన్నో మార్పులు తీసుకువచ్చినట్లు చెప్పారు. బేగంపేట రైల్వే స్టేషన్‌లో అందరూ మహిళలే ఉండేలా చూస్తామని కేంద్ర మంత్రి అన్నారు.?

# జగదీశ్ రెడ్డి సస్పెన్షన్ పై పునరాలోచించండి

ప్రారంభమైన తర్వాత బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు మాట్లాడుతూ జగదీశ్ రెడ్డి సస్పెన్షన్ పై పునరాలోచించాలని స్పీకర్ గడ్డం ప్రసాద్ ను కోరారు. మిమ్మల్ని అవమానించేలా జగదీశ్ రెడ్డి మాట్లాడలేదని అన్నారు. స్పీకర్ ఎన్నిక సందర్భంగా మీకు బీఆర్ఎస్ పూర్తి మద్దతును ప్రకటించిందని హరీశ్ చెప్పారు.
స్పీకర్ పట్ల గౌరవంగా వ్యవహరించాలని తమకు తమ పార్టీ అధినేత కేసీఆర్ చెపుతుంటారని తెలిపారు. తమ సభ్యులందరికీ మీపై ఎంతో గౌరవం ఉందని చెప్పారు. జగదీశ్ రెడ్డి మీ గురించి ఏకవచనంతో మాట్లాడలేదని చెప్పారు. సభలో ఉంటే జగదీశ్ రెడ్డి మాట్లాడేవారని, కానీ సస్పెన్షన్ కారణంగా ఆయన సభకు రాలేకపోయారని అన్నారు. జగదీశ్ రెడ్డి సస్పెన్షన్ పై పునరాలోచించాలని కోరారు. సభలో జగదీశ్ రెడ్డికి మాట్లాడే అవకాశం కల్పించాలని విన్నవించారు.

# రేవంత్ రెడ్డి చేసిందే ఆయనకు తిరిగి వచ్చింది

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తనను, తన కుటుంబాన్ని, తన పిల్లలను తిట్టారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో బాధపడ్డారని, కానీ గత ఐదారేళ్లుగా వారు చేసిన పనే నేడు ఆయన మీదకు తిరిగి వెళ్లిందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. భారతదేశంలో కర్మ సిద్ధాంతాన్ని బలంగా నమ్ముతామని, మనం చేసింది మనకు తిరిగి వస్తుందని భావిస్తుంటామని పేర్కొన్నారు. అందుకే రేవంత్ రెడ్డి చేసింది ఆయనకు వాపస్ (తిరిగి) వచ్చిందని పేర్కొన్నారు. ఆయన మొదలుపెట్టిన విష సంస్కృతి తిరిగి ఆయన మెడకే చుట్టుకుందని ఆమె అన్నారు. తద్వారా, మనం ఏది చేస్తామో అదే తిరిగి వస్తుందని ముఖ్యమంత్రి విషయం ద్వారా మనకు రుజువైందని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ సభ్యులం హుందాగా ప్రజా సమస్యలపై మాట్లాడేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. అందుకే, కేసీఆర్ మీద చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని, ఆ తర్వాత మాట్లాడదామని చెప్పామని వెల్లడించారు.కానీ అందుకు ముఖ్యమంత్రి అంగీకరించలేదని ఆయన తెలిపారు. ఇద్దరు జర్నలిస్టులను అరెస్టు చేశారని, కానీ రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలు ఎలా ఉన్నాయని ఆమె అభిప్రాయపడ్డారు. 'ఎవరైనా సరే నేను బట్టలూడదీసి బజారులో ఊరేగిస్తా'నని రేవంత్ రెడ్డి మాట్లాడిన ఈ రోజు చరిత్రలో బ్లాక్ డే అని ఆమె అన్నారు. తన కుటుంబాన్ని తిడుతున్నారని చెబుతూనే, ఆయన ప్రయోగిస్తున్న భాష సరిగ్గా లేదని అన్నారు. యథా రాజా తథా ప్రజ కాబట్టి మీరు మాటలు మాట్లాడటం ఆపివేయాలని సూచించారు. శాసనమండలిలో గవర్నర్ ప్రసంగ తీర్మానానికి ధన్యవాదాలు చెప్పడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మండలికి వచ్చారని చెప్పారు. ఆ సమయంలో, కేసీఆర్ మీద చేసిన వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ సభ్యులం ఆయనను డిమాండ్ చేశామని తెలిపారు. కానీ మండలిలో ప్రతిపక్ష నాయకుడు మధుసూదనాచారికి కూడా కనీసం మాట్లాడే అవకాశం ఇవ్వలేదని ఆరోపించారు. కేసీఆర్ మీద మాట్లాడిన మాటలను వెనక్కి తీసుకొని సీఎం రేవంత్ రెడ్డి తన హుందాతనాన్ని పెంచుకోవాలని హితవు పలికారు.

# నేను ఎప్పుడూ హిందీని వ్యతిరేకించలేదు

"జాతీయ విద్యా విధానం-2020 ప్రకారం, విద్యార్థులకు ఒక విదేశీ భాష, తమ మాతృభాషతో సహా రెండు భారతీయ భాషలను నేర్చుకునే అవకాశం ఉంది. హిందీ నేర్చుకోవడానికి ఇష్టం లేనివారు తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, మరాఠీ, సంస్కృతం, గుజరాతీ, అస్సామీ, కాశ్మీరీ, ఒడియా, బెంగాలీ, పంజాబీ, సింధీ, బోడో, డోగ్రీ, కొంకణి, మైథిలి, మెయిటీ, నేపాలీ, సంతాలీ, ఉర్దూ లేదా ఇతర భారతీయ భాషలను ఎంచుకోవచ్చు. బహుళ భాషా విధానం విద్యార్థులకు ఎంపిక చేసుకునే స్వేచ్ఛను ఇవ్వడానికి, జాతీయ ఐక్యతను ప్రోత్సహించడానికి, భారతదేశ గొప్ప భాషా వైవిధ్యాన్ని పరిరక్షించడానికి రూపొందించారు. రాజకీయ ఎజెండాల కోసం ఈ విధానాన్ని తప్పుగా అర్థం చేసుకోవడం, నేను వైఖరిని మార్చుకున్నానని చెప్పడం కేవలం అవగాహన లేమిని ప్రతిబింబిస్తుంది. భాషా స్వేచ్ఛ, ప్రతి భారతీయుడికి విద్యా స్వేచ్ఛ అనే సూత్రానికి జనసేన పార్టీ కట్టుబడి ఉంటుంది" అని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.

# రెండో సారీ నేనే ముఖ్యమంత్రి

పాటు ప్రతిపక్ష నేతలపై నిప్పులు చెరిగారు. సమావేశంలోనే మీడియాకు కావాల్సినంత స్టఫ్ ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి ఆ తర్వాత కూడా జర్నలిస్టులతో చిట్ చాట్ నిర్వహించారు. ఈ చిట్ చాట్ సందర్భంగా ఇంట్రెస్టింగ్ విషయాలు చెప్పుకొచ్చారు సీఎం రేవంత్. తెలంగాణలో పదేళ్ల పాటు కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో ఉంటుందని స్పష్టం చేశారు రేవంత్ రెడ్డి. అయితే రెండోసారి అధికారంలోకి వస్తే ఎవరు సీఎం అవుతారన్నది కూడా ముందే చెప్పేశారు. రెండోసారి కూడా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వమే వస్తుందని.. అప్పుడు కూడా తానే ముఖ్యమంత్రిని అవుతానంటూ రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. అయితే ఈసారి బీఆర్ఎస్ మీదున్న వ్యతిరేకతతో రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్‌కు ఓట్లేసి గెలిపించారని రెండోసారి మాత్రం తమ ప్రభుత్వం మీదున్న ప్రేమతో, తాము చేసిన అభివృద్ధిని చూసి ప్రజలు ఓట్లు వేస్తారని జోస్యం చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని నిలబెట్టుకుంటామని సీఎం రేవంత్ రెడ్డి మరోసారి స్పష్టం చేశారు. సంక్షేమ పథకాల లబ్ధిదారులే తమ ఓటర్లు అని రేవంత్ రెడ్డి తెలిపారు. తమ పనిమీద నమ్మకంతోనే ధైర్యంగా ముందుకెళ్తున్నట్లు రేవంత్ రెడ్డి తెలిపారు. తనకు స్టేచర్ కాదు స్టేట్ ఫ్యూచరే ముఖ్యమంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. తాను ఇచ్చిన మాట ప్రకారం కచ్చితంగా కోటి మంది మహిళలకు లబ్ధి చేకూరుస్తానని పునరుద్ఘాటించారు. మహిళంతా ఇప్పుడు మౌనంగా ఉన్నా వచ్చే ఎన్నికల్లో మాత్రం తప్పకుండా కాంగ్రెస్ పార్టీకే ఓట్లేస్తారని ధీమా వ్యక్తం చేశారు. గతంలో ఎన్నికలకు ముందు తాను ఏం చెప్పానో అదే జరిగిందని ఫ్యూచర్‌లో కూడా తాను చెప్తున్నదే జరుగుతుందంటూ జోస్యం చెప్పారు సీఎం రేవంత్ రెడ్డి.

# కోటరీ వదలదు, కోట కూడా మిగలదు

పొగడ్తలతో రాజు కళ్ళకు గంతలు కట్టి, తమ ఆటలు సాగించుకునేదన్నారు. దీనితో రాజూ పోయేవాడు, రాజ్యం కూడా పోయేదన్నారు. కోటరీ కుట్రల్ని గమనించిన మహా రాజు, తెలివైన వాడు అయితే మారు వేషంలో ప్రజల్లోకి వచ్చి, ఏం జరుగుతోందో తనకు తానుగా తెలుసుకునేవాడని కోటరీ మీద వేటు వేసి, రాజ్యాన్ని కాపాడుకునేవాడన్నారు. కోటలో రాజుగారు బాగుండాలంటే సామాన్య ప్రజల్లోకి రావాలి! ప్రజల మనసెరిగి వారి ఆకాంక్షలను అర్థంచేసుకోవాలి. లేదంటే కోటరీ వదలదు, కోట కూడా మిగలదని చెప్పాడు. ప్రజాస్వామ్యంలో అయినా జరిగేది ఇదేనన్నారు.

### ఇటీవలే కోటరీపై విమర్శలు

ఇటీవల సీఐడీ విచారణకు హాజరైన విజయసాయిరెడ్డి తాను వైసీపీకి జగన్ చుట్టూ ఉన్న కోటరీ వల్లే దూరమయ్యానని ప్రకటించారు. మూడున్నరేళ్లలో అవమానాలు ఎదుర్కొని తాను దిగిన ప్రతి మెట్టులోను చాలామంది పాత్రధారులు, సూత్రధారులు ఉన్నారని చెప్పుకొచ్చారు. చుట్టూ ఉండే కోటరీ నుంచి బయటపడినప్పుడే జగన్‌కు భవిష్యత్తు ఉంటుందని, ఇంతకన్నా తాను చెప్పగలిగిందేమీ లేదన్నారు. బయటినుంచి వెళ్లే సమాచారం తనకు అనుకూలంగా ఉంటున్నప్పుడు, ఆర్థికంగా, రాజకీయంగా తనకు లాభం ఉందనుకున్న వారిని మాత్రమే జగన్ వద్దకు కోటరీ పంపుతుంది. నాయకుడు చెప్పుడు మాటలను నమ్మకూడదు. దానివల్ల నాయకుడితోపాటు పార్టీ, ప్రజలు కూడా నష్టపోతారు. వైసీపీలో ప్రస్తుతం అదే జరుగుతోంది." అని విజయసాయి అప్పుడు చెప్పారు.

### ముందు ముందు మరింతగా టార్గెట్ చేస్తారా.?

జగన్ మనస్సులో తనకు స్థానం లేదని తెలిసినప్పుడు మనస్సు విరిగిపోయిందని, ఇక వైసీపీలో కొనసాగాల్సిన అవసరం లేదని జగన్‌కు చెప్పి వచ్చేశానన్నారు. చుట్టూ ఉన్న వారి మాటలు వినవద్దని, ప్రజలకు భవిష్యత్తులో ఎంతో సేవ చేయాలని లండన్‌లో ఉన్నప్పుడు ఫోన్‌లో జగన్‌కు చెప్పానన్నారు. తిరిగి వైసీపీలో చేరే ఉద్దేశం లేదని స్పష్టంచేశారు. ఘర్‌వాపసీ తనకు వర్తించదని, ప్రస్తుతం వ్యవసాయం చేసుకుంటున్నానని తెలిపారు. వేరే రాజకీయ పార్టీలో చేరే ఉద్దేశం లేదని తెలిపారు. అయితే ఇప్పుడు మరోసారి కోటరీ గురించి విజయసాయిరెడ్డి వ్యాఖ్యలు చేయడం ఆశ్చర్యకరంగా మారింది. ముందు ముందు ఆయన వైసీపీని మరింతగా టార్గెట్ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## అక్టోబర్ 2 తర్వాత

# హెలికాప్టర్ ఎక్కడైనా దిగొచ్చు

చెప్పారు. తాను ప్రయాణించే హెలికాప్టర్ ఎక్కడైనా దిగొచ్చని అధికారులకు తెలియజేశారు. ఆ లోపు మీకు ఇచ్చిన బాధ్యతలను పూర్త చేయాలని సూచించారు. తర్వాత జరిగే పరిణామాలకు తనను నిందిస్తే ప్రయోజనం ఉండబోదన్నారు. గతంలో ఏదైనా పని అనుకుంటే ఇంత సమయం ఇచ్చేవాడిని కాదని ఇప్పుడు మాత్రం చాలా టైం ఇస్తున్నట్టు సీఎం చంద్రబాబు తెలిపారు. ఇంకా మార్పు రాకుంటే కఠిన చర్యలు తీసుకోకతప్పదని హెచ్చరించారు. గత పాలకులు రాష్ట్రాన్ని పూర్తిగా అన్ని రంగాల్లో విధ్వంసం చేసి వెళ్లిపోయారని గుర్తు చేశారు. వాటిని సరి చేసి గాడిలో పెట్టేందుకు ఇన్ని రోజులు ప్రయత్నిస్తున్నామని వెల్లడించారు. ఆర్థికంగా లక్షల కోట్ల అప్పులను మన నెత్తిపై వేశారని మండిపడ్డారు. అవి చెల్లించడంతోపాటు వాటికి అయ్యే వడ్డీలు కూడా కట్టాల్సి వస్తోందని వివరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చే నాటికి జీతాలు ఇవ్వడానికి కూడా డబ్బులు లేకుండా ఖజానా మొత్తం ఖాళీ చేశారని చంద్రబాబు తెలిపారు. లక్షల కోట్ల అప్పులు,బకాయిలు తమ నెత్తిన రుద్దారని పేర్కొన్నారు. కనీసం రాష్ట్రంలో చెత్తను కూడా తొలగించలేకపోయారని ఎద్దేవా చేశారు. అన్నింటిని సరి చేసి ఇచ్చిన హామీల్లో ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని తెలిపారు. పింఛన్లు పెంచామని వివరించారు. త్వరలోనే మధ్యతరగతి ప్రజలు ఆరోగ్య బీమా సదుపాయం కల్పిస్తామని వెల్లడించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ఆరోగ్యం బాగుంటుందని తెలిపారు. అందుకే స్వర్ణాంధ్ర 2047 పేరుతో కొత్త విధానం తీసుకొచ్చినట్టు పేర్కొన్నారు. వీటితో ఆదాయం పెంచే ప్రయత్నం కూడా చేస్తున్నట్టు ప్రకటించారు. ప్రజల సమస్యలు, వారి పడుతున్న ఇబ్బందులు తెలుస్నుకునేందుకు జిల్లాల్లో తిరుగుతున్నట్టు సీఎం చంద్రబాబు తెలిపారు. సమస్యల గురించి భయం లేకుండా చెప్పొచ్చని ప్రజలకు సూచించారు. గత పాలకుడు ఎప్పుడైనా ప్రజల్లోకి ఈ మాదిరిగా వచ్చాడా అని ప్రశ్నించారు. ఆ వ్యక్తి వచ్చినప్పుడు చుట్టూ పరదాలు కట్టేవాళ్లను గుర్తు చేశారు. చెట్లు నరికేసేవాళ్లను తెలిపారు. మాట్లాడేందుకు వాళ్ల మనుషులు తప్ప వేరే వాళ్లను రాణించేవాళ్లు కాదన్నారు.

# తెలంగాణ అసెంబ్లీలో పల్లా వర్సెస్ భట్టి

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ శాసన సభలో శనివారం వాడివేడి చర్చ జరిగింది. ప్రతిపక్ష నేత, బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై పలు ఆరోపణలు గుప్పించారు. ఎన్నికల హామీల్లో కేవలం 10 శాతం మాత్రమే అమలు చేస్తూ మిగతా వాటిని గాలికి వదిలేశారని మండిపడ్డారు. గవర్నర్ ప్రసంగంపైనా పల్లా పలు వ్యాఖ్యలు చేశారు. దశ, దిశ లేదంటూ గవర్నర్ ప్రసంగాన్ని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం అహంకారపూరితంగా వ్యవహరిస్తూ జర్నలిస్టులపైనా కేసులు పెట్టి వేధిస్తోందని ఆరోపించారు. తెలంగాణ అస్తిత్వంపై కాంగ్రెస్ సర్కారు దాడి చేస్తోందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆరోపణలపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పందిస్తూ విద్యాసంస్థలు నడుపుతున్న పల్లా రాజేశ్వర్ రెడ్డి ప్రభుత్వానికి మంచి సలహాలు ఇస్తారని ఆశించామని, ఆయన మాత్రం అర్థంపర్థంలేని విమర్శలు చేస్తున్నారని అన్నారు. వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలంటూ పల్లాకు హితవు పలికారు. ఉస్మానియా యూనివర్సిటీకి తొలిసారి దళిత వీసీని నియమించామని, మహిళా వర్సిటీకి వీరనారి చాకలి ఐలమ్మ పేరు పెట్టామని గుర్తుచేశారు. గత ప్రభుత్వంలో భాగస్వామి అయిన పల్లా రాజేశ్వర్ రెడ్డి ఏనాడైనా మహిళా యూనివర్సిటీని సందర్శించారా అని నిలదీశారు. విద్యాశాఖపై సమీక్ష జరపడానికి సీఎం రేవంత్ రెడ్డికి సమయంలేదంటూ పల్లా చేసిన ఆరోపణలను భట్టి విక్రమార్క కొట్టిపారేశారు. విద్యాశాఖలో తమ ప్రభుత్వం భారీగా ఉద్యోగాలు కల్పించిందని చెప్పారు. భట్టి విక్రమార్క ఆరోపణలపై పల్లా మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాం (2014-2023) లో 30 మందికి పైగా వీసీలను నియమించినట్లు పేర్కొన్నారు. విద్యాశాఖపై ప్రభుత్వం దృష్టిపెడితే రాష్ట్రవ్యాప్తంగా వెయ్యికి పైగా పాఠశాలలు ఎందుకు మూతపడ్డాయని ప్రశ్నించారు. దాదాపు 2 లక్షల మంది విద్యార్థులు ఎందుకు బడి మానేశారని నిలదీశారు. పేర్లు మార్చడం వంటి చిన్న చిన్న పనులను పెద్దగా చెప్పుకోవడం మాని విద్యాశాఖలో సమస్యలను పరిష్కరించే ప్రయత్నం చేయాలన్నారు. పొరుగు రాష్ట్రం ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పినట్లే కేఆర్ఎంబీ నడుస్తోందని ఆరోపించారు. మనకు హక్కుగా రావాల్సిన నీటి వాటాపై పోరాడాలని సీఎం రేవంత్‌రెడ్డికి పల్లా రాజేశ్వర్‌రెడ్డి సూచించారు.

# కేంద్రంపై ఉమ్మేస్తే.. ఆకాశంపై ఉమ్మేసినట్టే

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో 10 లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వానికి ఎలాంటి బాధ లేదని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ మండిపడ్డారు. రైతు భరోసా ఇవ్వరని, రుణమాఫీ చేయరని, పంటనష్టం ఇవ్వరని విమర్శించారు. దమ్ముంటే ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం మీద ఉమ్మేస్తే ఆకాశం మీద ఉమ్మేసినట్టేనని చెప్పారు. కేంద్రంపై, బీజేపీ నేతలపై విమర్శలు చేయడాన్ని మానుకోవాలని హితవు పలికారు. అసెంబ్లీలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు నాటకాలు ఆడుతున్నాయని విమర్శించారు. రాజకీయ నాయకుల స్టేచర్ గురించి కాకుండా రైతుల ఫ్యూచర్ గురించి ఆలోచించాలని అన్నారు. కష్టాల్లో ఉన్న రైతులను ఆదుకోవాలని చెప్పారు. రైతు సమస్యలపై అసెంబ్లీలో చర్చించాలని సూచించారు.

# కేసీఆర్ రూ.57 లక్షలు జీతం తీసుకున్నారు

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుండి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అసెంబ్లీకి రెండుసార్లు మాత్రమే వచ్చారని, కానీ ప్రతిపక్ష నేతగా ఆయన తీసుకున్న జీతభత్యాలు రూ. 57,84,124 అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. 2023 డిసెంబర్ నుంచి 2025 ఫిబ్రవరి వరకు దాదాపు పదిహేను నెలల పాటు జీతభత్యాలు తీసుకున్నారని తెలిపారు. శాసనసభ్యులు కూడా ప్రభుత్వ ఉద్యోగులేనని సుప్రీంకోర్టు తెలిపిందని గుర్తు చేశారు. లక్షల రూపాయల జీతం తీసుకొని రెండు రోజులు మాత్రమే సభకు రావడాన్ని ఆయన తప్పుబట్టారు. నియోజకవర్గ స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో ఎక్కడా పర్యటనలకు కూడా వెళ్లలేదని ముఖ్యమంత్రి అన్నారు. ప్రజా సమస్యలపై చట్టసభల్లో ప్రస్తావించిన సందర్భాలు కూడా లేవన్నారు. కరోనా సమయంలో ఇంటి నుంచి పని చేసేందుకు వెసులుబాటు ఉండేదని, కానీ ఇప్పుడు అది కూడా లేదని ఎద్దేవా చేశారు. రాజకీయాల్లో వర్క్ ఫ్రమ్ హోమ్, వర్క్ ఫ్రమ్ ఫాం హౌస్ ఏమైనా ఉందా? అని చురక అంటించారు.

## పేదల ఆశాజ్యోతి

# ముఖ్యమంత్రి సహాయ నిధి

**– ఎమ్మెల్యే గిత్త జయసూర్య**

**నందికొట్కూరు** : పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక ఆశజ్యోతి అని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య అన్నారు. శనివారం నందికొట్కూరు పట్టణం 13వ వార్డులో గొల్ల సైదమ్మ అను మహిళకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన రూ, 25000 చెక్కును ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఆరోగ్యం దేశాభివృద్ధికి మూలమని, ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి సాయం ఆశాజ్యోతి కావాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరికీ ఆరోగ్య సేవలు అందుబాటులో ఉండేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. కార్యక్రమంలో నాయకులు రమేష్, వైస్ చైర్మన్ రబ్బానీ, కౌన్సిలర్లు జాకీర్ హుస్సేన్, చిన్నరాజు, అశోక్, నాయకులు జాకీర్ హుస్సేన్, రవీంద్ర రెడ్డి, మహేశ్వరరెడ్డి, శేఖర్, శాలిబాషా, అబ్దుల్లా, శ్రీనివాసులు, శ్రీకాంత్, మల్లికార్జున రెడ్డి, కృష్ణారెడ్డి, అయ్యన్న, కళాకార్, మోహన్, పట్టణ టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# జీలుగుమిల్లి రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**ఏలూరు** రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ఘటనలో ఒకరు మృతి చెందిన ఘటన చోటు చేసుకుంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మండలం తిరుమల కుంట వద్ద ఎదురెదురుగా రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో జీలుగుమిల్లి మండలం టి, గంగన్నగూడెంకు కొరసా సత్తిబాబు (35) మృతి చెందారు. ప్రమాదంలో మరో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి.

# ప్లాస్టిక్ వాడకాన్ని విడనాడండి

**– ఎంపీడీవో సత్యన్న.. గ్రామ సర్పంచ్ పాల్ దినకర్**

**– గ్రామంలో భారీగా ర్యాలీ**




ప్లాస్టిక్ వాడకాన్ని విడనాడాలని దాని వల్ల అనేక అనారోగ్య సమస్యలు వస్తున్నాయని గ్రామంలో పంచాయతీ కార్యాలయం నుంచి స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర అంటూ జిల్లా అధికారులు,ఎంపీడీవో సత్యన్న,ఆదేశాల మేరకు గ్రామ సర్పంచ్ దినాకర్ ఆధ్వర్యంలో భారీగా ర్యాలీ నిర్వహించారు.ర్యాలీ లో వారు మాట్లాడుతూ .ప్లాస్టిక్ వాడకన్ని తగ్గించండి. భూమిని కాపాడలని ప్రతిరోజు చర్యలు ముఖ్యమైనవి, ప్లాస్టిక్ రహిత జీవితాన్ని ఎంచుకోవాలని భూమి దినోత్సవం నాడు మాత్రమే కాకుండా ప్రతిరోజు ప్లాస్టిక్ నో చెప్పాలని ఆలోచించండి, ప్లాస్టిక్లను నివారించండి.కాగితపు సంచలను ఉపయోగించండి, ప్లాస్టిక్ సంచులను ఉపయోగించడం మానేయలని పచ్చని రేపటి కోసం ప్లాస్టిక్ కు నో చెప్పండి ప్లాస్టిక్ వాడటం మానేయండి మరియు ప్రాణాలను నుంచి రక్షణ చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సత్యన్న , పంచాయతీ, ఈ ఓ యోగేశ్వర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ పాల్ దినకర్ పంచాయితి అధికారి బి. శివప్ప అలాగే సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలి : సిపిఎం



నందికొట్కూరు( ప్రశ్న న్యూస్)స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలి. పార్టీ జిల్లా కార్యదర్శులకు సభ్యులు ఎం నాగేశ్వరావు డిమాండ్ చేశారు .పగిడాల రోడ్డు లోని వాల్మీకి నగర్ ,వడ్డేపేట , కుమ్మరిపేట, ఉమ్మడి నగర్, సూది రెడ్డి రామిరెడ్డి నగర్, తదితర కాలనీలో సిపిఎం పార్టీ రెండు బృందాలుగా కాలనీలో పర్యటించడం జరిగింది .ఈ సందర్భంగా కాలనీవాసులు అనేక విషయాలు వారు దృష్టికి తెచ్చారు ప్రధానంగా వాల్మీకి నగర్, వడ్డపేటలో, సిసి రోడ్లు వేసిన డ్రైనేజీ కాలువలు లేకపోవడం వల్ల వర్షాకాలంలో వర్షపు నీరు ఇండ్ల దగ్గర నిలిచిపోతుందని వాటి మూలంగా అంటు రోగాలు వస్తున్నాయని కాలనీ ప్రజలు వారి దృష్టికి తెచ్చారు , ఉమ్మడి నగర్ ,సూది రెడ్డి రామిరెడ్డి నగర్ కాలనీలో రోడ్లు, డ్రైనేజీ కాలువలు, మంచినీటి కుళాయిలు లేకపోవడం వల్ల వర్షాకాలంలో కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు, వర్షాకాలంలో ఇంటి నుండి బయటకి రానికా సాధ్యం కావడం లేదని మోకాళ్ళ లోతు నీరు నిలిచిపోతుందని బైకులు రాకపోకలకు మనసులు నడవడానికి సాధ్యం కావడం లేదని ,మంచినీటి పైప్లైన్ కుళాయిలు ఏర్పాటు చేయాలని కాలనీవాసులు కోరారు, కుమ్మరిపేట కాలనీలో రెండో వార్డులో డ్రైనేజ్ కాలువలు సక్రమంగా లేకపోవడం, సామూహిక మరుగుదొడ్డి తొలగించాలని, కుమ్మరి వృత్తి పనులు చేసుకునేందుకు వీధి స్తంభం వేసి వీధిలైట్లు వేయాలని వారు కోరారు అనేకమందికి సొంత ఇల్లు లేక బాడగిల్లులో నివాసం ఉంటున్నారని వారందరికీ రాష్ట్ర ప్రభుత్వం చెప్పిన విధంగా పట్టణాల్లో రెండు సెంట్లు స్థలం ఇచ్చి ఐదు లక్షలు గృహ నిర్మాణానికి మంజూరు చేయాలని వారి డిమాండ్ చేశారు అనేకమందికి వితంతు వృద్ధాప్య పెన్షన్లు అందరి వారు ఉన్నారని 50 సంవత్సరాలు దాటిన వారందరికీ పింఛన్లు మంజూరు చేయాలని వారి డిమాండ్ చేశారు స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను మున్సిపాలిటీ అధికారులు జోక్యం చేసుకొని వెంటనే పరిష్కరించాలని లేనియెడల ఆందోళన చేపడుతామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎస్ ఉస్మాన్ భాష దూదేకుల బాబు, ఎస్ సాజిదాబి ,అబ్దుల్ రషీద్, బోయ పాండు ,ఆటో గణేష్ ,వడ్డే ఎల్లయ్య, బోయ ఈశ్వర్ ,స్వాములు, ఆటో గోవర్ధన్ ,ఎస్ షఫీ ఒంటెద్దు బండి ముతుజ కుమ్మరిపేట వాసులు ఆనందమ్మ ,పద్మావతి ,అమ్మమ్మ, మంజుల తదితరులు పాల్గొన్నారు

## రోడ్లు, మంచినీరు , డ్రైనేజీ సౌకర్యం కల్పించాలి : సిపియం



కొండపల్లి (ప్రశ్న న్యూస్ ) ఇలప్రోలు రోడ్డులో గల జగనన్న కాలనీలో రోడ్లు, మంచినీరు, డ్రైనేజీ లాంటి మౌళిక సదుపాయాల సౌకర్యం కల్పించాలని సిపిఎం పార్టీ కొండపల్లి పట్టణ కార్యదర్శి మహేష్ సిపిఎం బృందం తో కలిసి స్థానిక ప్రజా సమస్యల పై సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ప్రజా చైతన్య యాత్ర లో భాగంగా కాలనీని ఉదయం సందర్శించడం జరిగింది ఈ కాలనీలో వేలాదిమంది నివసిస్తున్నారని సరైన రోడ్లు లేక గుంతలు పడి బండ్లు ఆటోలు స్కూల్ వ్యాను రావడానికి కూడా , కనీసం బియ్యం ఇచ్చే రేషన్ వ్యాన్ కూడా లోపలికి వచ్చే పరిస్థితి లేదని , చాలా మంది మహిళలు వృద్ధులు మంచినీళ్ల కోసం 1 కిలో మీటరు నడిచి కట్ట వరకు వచ్చి తీసుకురావాలంటే చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. మున్సిపాలిటీ వాటర్ ట్యాంకుల ద్వారా మంచినీరు కాలనీ వాసులకు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు కావున ప్రభుత్వ అధికారులు తక్షణమే స్పందించి ఇలప్రోలు రోడ్డులో గల జగనన్న కాలనీకి మౌలిక సదుపాయాలు రోడ్లు మంచినీరు, డ్రైనేజీ సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. కాలనీలో చాలా ప్లాట్లు ఖాళీగా ఉన్నాయని అధికారులు వాటిని క్యాన్సిల్ చేస్తామని పేదలపైన అనేక రూపాల్లో ఇబ్బందులకు గురి చేస్తున్నారని తక్షణమే అలాంటి పరిస్థితిని ఆపాలని సిపిఎం హెచ్చరించిందన్నారు.రోడ్లు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కాలనీవాసుల బాధలు ప్రభుత్వ అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు కాలనీ సమస్యలు పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం టౌన్ కమిటీ సభ్యులు. ఇ. కొండలరావు, ఎస్ కె భాషా , సిపిఎం నాయకులు ఎన్ బాబ్జి, శివ కోటేశ్వరరావు , కాలనీ స్థానికులు బాలాజీ దేవి రమణ జ్యోతి తదితరులు పాల్గొన్నారు

## ప్లాస్టిక్ పై అవగాహన చేయాల్సిన బాధ్యత అందరిపై ఉంది

### -ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య




జగ్గయ్యపేట (ప్రశ్న న్యూస్ )పట్టణంలో పురపాలక సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో యం ఎల్ ఎ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య మాట్లాడుతూ ప్లాస్టిక్ నిషేధించి పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. ఒకసారి వాడి పడేసే ఈ ప్లాస్టిక్ వాడరాదని ఆయన పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ వాడటం వలన అనేక సమస్యలు వస్తున్నాయి అని అన్నారు. దీనిపై అవగాహన చేయాల్సిన బాధ్యత అందరికీ ఉందన్నారు. ఆ దిశగా ప్రభుత్వం కూడా అడుగులు వేస్తుందని తెలియజేశారు. అనంతరం స్వచ్ఛందర ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, కమిషనర్ రామ్మోహన్, ఎమ్మార్వో మనోహర్, శానిటరీ ఇన్స్పెక్టర్ రాంబాబు, కొఠారు సత్యనారాయణ ప్రసాద్, మైనేనిరాధాకృష్ణ, కన్నెబోయిన రామలక్ష్మి, సంగెపు బుజ్జిబాబు, గొట్టే నాగరాజు, నకిరకంటి వెంకట్, పేరం సైదేశ్వర రావు,మల్లెల కొండయ్య, వేదులపురి సైదా, దువ్వల రామకృష్ణ, కాటగాని నరసింహారావు మరియు మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా చైతన్యంతో నే పరిశుభ్రత సాధ్యం

### ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం పెద్దపేట స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి



దర్శి (ప్రశ్న న్యూస్ )పట్టణంలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర. స్వచ్ఛ దివస్. కార్యక్రమంలో భాగంగా పట్టణంలో దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ రెవిన్యూ, మున్సిపల్ అధికారులతో కలిసి ప్రజా భాగస్వామ్యంతో సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడవద్దు, గుడ్డ సంచులు, జ్యూట్ బ్యాగ్ లు వాడాలి అంటూ అవగాహన అవగాహన ర్యాలీలో కల్పించారు. పట్టణం లోని దుకాణాలకు వెళ్లి ప్లాస్టిక్ కవర్లు వాడవద్దంటూ దుకాణదారులకు అవగాహన కల్పించా రు. డా. లక్ష్మీ తో పాటు టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ , దర్శి పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య , దర్శి మండల ఎమ్మార్వో శ్రవణ్ కుమార్, దర్శి మునిసిపల్ కమిషన్ మహేష్, అధికారులు, కూటమి శ్రేణులు ఉన్నారు. ప్రభుత్వం ప్రతి నెల మూడో శనివారం చేపట్టే ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టడం జరిగింది. పట్టణంలోని పౌరులందరూ రాజకీయాలకతీతంగా స్వచ్ఛంద సంస్థలు, అధికారులు, యువత మహిళలు పెద్ద ఎత్తున భాగస్వామ్యం అయ్యారు.

ఈ సందర్భంగా డా.లక్ష్మీ మాట్లాడుతూ. కూటమి ప్రభుత్వంలో ప్రజల అభివృద్ధి, ఆరోగ్యం ద్వారానే స్వర్ణాంధ్ర, అభివృద్ధి ఆంధ్రగా ముందుకు వెళుతుందని ప్రియతమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రజాస్ఫూర్తితో అభివృద్ధి సాధ్యమని ఇలాంటి మంచి కార్యక్రమాన్ని చేపట్టారు. నేడు రాష్ట్రవ్యాప్తంగా అధికార యంత్రాంగం ముఖ్యమంత్రి , ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ మిగతా సహచర మంత్రి వర్గం ప్రజా ప్రతినిధులు ప్రజలకు జవాబుదారీగా మనందరం ప్రజల్లో చైతన్య ని రేకెత్తించేందుకు మన ఊరు మనం బాగు చేసుకుందామనే కార్యక్రమాన్ని చేపట్టాం. గత వారంలో పార్కును బాగు చేసుకున్నాము నేడు ప్లాస్టిక్ వాడవద్దు, గుడ్డ సంచులు, జ్యూట్ బ్యాగ్ లు వాడాలి అంటూ ప్లాస్టిక్ వాడకం వలన కలిగే అనారోగ్యం పై చిరు వ్యాపారులు, కిరాణా షాప్ లు, కూరగాయల మార్కెట్, ఫ్యాన్సీ స్టోర్స్, పూల కొట్టులు వారి వద్దకు వెళ్లి ప్లాస్టిక్ నివారణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. ఇలాంటి మంచి కార్యక్రమానికి ప్రజల నుండి అనూహ్య స్పందన కనిపిస్తుంది డాక్టర్ గా పరిసరాల పరిశుభ్రత ద్వారానే ఆరోగ్యం సాధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమం అంటే చాలా ఇష్టం అందుకే మీ అందరూ కూడా ఈ మంచి కార్యక్రమంలో భాగస్వాములై పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని ఈ సందర్భంగా కోరారు. కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా ప్రజా పాలన నడుస్తుంది 9 నెలల ప్రజా ప్రభుత్వంలో ప్రజలు ఎంతో ఆనందంగా ఆరోగ్యంగా జీవిస్తున్నారని తెలిపారు. ఇదే స్ఫూర్తితో దర్శి ప్రాంతాన్ని ముఖ్యంగా దర్శి పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దే లక్ష్యంగా నా ప్రతి అడుగు ఉంటుందని అందుకు మీ అందరి సహకారం కావాలని మరొక్కసారి ఈ సందర్భంగా కోరుకుంటూ ఇలాంటి మంచి కార్యక్రమాలను ఆదరించాలని డాక్టర్ లక్ష్మీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డా. లక్ష్మీ తో పాటు టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ , దర్శి పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య , దర్శి మండల ఎమ్మార్వో శ్రవణ్ కుమార్, దర్శి మునిసిపల్ కమిషన్ మహేష్, అధికారులు, కూటమి శ్రేణులు ఉన్నారు. పట్టణంలోని పౌరులందరూ రాజకీయాలకతీతంగా. స్వచ్ఛంద సంస్థలు, అధికారులు, యువత మహిళలు పెద్ద ఎత్తున భాగస్వామ్యం అయ్యారు. మున్సిపల్ వైస్ చైర్మన్ లు, కౌన్సిలర్లు, వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, ప్రజలు, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు, కూటమి శ్రేణులు అందరూ పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి

### -ఎన్యూజే (ఐ) ఆధ్వర్యంలో తహశీల్దార్ కు వినతి



వేములవాడ,(ప్రశ్న న్యూస్) జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని ఎన్యూజే (ఐ) ప్రెస్ క్లబ్ అధర్యంలో శనివారం తహశీల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేములవాడలో గత పదేళ్లుగా పని చేస్తున్న జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు లేవని, గత పదేళ్లుగా వివిధ పత్రికలలో పనిచేస్తూ అక్రెడిటేషన్లు, ఐడీ కార్డులు కలిగిఉన్నారని తెలిపారు. గతంలో కొంతమందికి అక్రెడిటేషన్లు ఉండి, ప్రస్తుతం అక్రెడిటేషన్లు లేవని,అయినప్పటికీ పత్రికా సంస్థల ఐడీ కార్డులతో పాత్రికేయవృత్తిలో చాలా కాలం నుండి కొనసాగుతున్నారని అన్నారు. వేములవాడలో ఇప్పటి వరకు ఇళ్ల స్థలాలు రాని జర్నలిస్టులకు ప్రభుత్వం ఇళ్ళస్థలాల భూమిని పంపిణీ చేయాల్సిందిగా కోరారు. జర్నలిస్టులందరూ తగిన ఆర్థిక స్తోమత కలిగిన వారు కాకపోవడంతో పాటు చిన్న పత్రికల పాత్రికేయులుగా ఉంటూ స్వంత స్థలం లేక స్వంత ఇంటిని కూడా నిర్మించుకోలేక అద్దె ఇళ్లలో ఉంటూ జీవిస్తున్నారని, ఈ విషయాన్ని గుర్తించి వారందరికీ అక్రెడిటేషన్ కార్డులతో సంబంధం లేకుండా ఇంటి నిర్మాణం కోసం స్థలాన్ని కేటాయించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల జిల్లా టియుజెఐ అధ్యక్షుడు కొల్లూరి శ్రీనివాస్, వేములవాడ ఎన్యుజెఐ అధ్యక్షుడు కోడం కనకయ్య, ఏనుగుల శ్రీనివాస్, దూస రాజేందర్, చిలుక దేవదాస్, గున్నాల నరేష్, గుడిసె హరీష్,నూక సంతోష్, చిట్టిమల్ల చంద్రశేఖర్, నర్సింగోజు రామ్ కిషన్, కోలగాని చందు, రాగుల రాంప్రసాద్, జక్కుల మహేష్, కార్తీక్, చౌటుపల్లి వేణు, కోడం సురేష్ ,సుల్తాన్ శేఖర్, చందనం ప్రవీణ్, నరసయ్య, చిలుక బాబు ,తాటిపల్లి స్వామితో తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు.

## గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన చర్యలు తప్పవు

### - వేములవాడలోని స్కానింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారులు



వేములవాడ,(ప్రశ్న న్యూస్) కమీషనర్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ హైదరాబాద్, జిల్లా కలెక్టర్ రాజన్న సిరిసిల్ల జిల్లా ఆదేశాల మేరకు శనివారం జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్.రజిత ఆధ్వర్యంలో (పీసీపీ ఎన్ డి టి )గర్భస్థ పిండ "లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం చట్టరీత్యా నేరం" అనే కార్యక్రమం పై నిర్వహిస్తున్న స్పెషల్ డ్రైవ్ లో భాగంగా శనివారం వేములవాడ పట్టణంలోని పలు ప్రైవేట్ హాస్పిటల్లోని స్కానింగ్ సెంటర్లను తనిఖీ చేశారు. తనిఖీలలో గుర్తించబడిన లోపాలను రికార్డులను ఫామ్ ఎఫ్ ఆడిట్లను పరిశీలించి సరి చేసుకోవాల్సిందిగా నిర్వాహకులకు, రేడియాలజిస్టులకు సూచించారు.ఈ కార్యక్రమంలో పి ఓ ఎం హెచ్ ఎన్ ఇంచార్జ్ డాక్టర్ సంపత్ కుమార్, హెచ్ ఈ .బాలయ్య, డిఇఓ మహేష్ పాల్గొన్నారు.

## బిర్యానీతో పాటు బావర్చీ హలీం

**హైదరాబాద్** సమయంలో హలీం వంటకాలను తినడం అనవాయితీ.ఈ మాసంలో హలీం వంటకాలకు ఉన్న క్రేజీయే వేరు . వెజ్ ,నాన్ వెజ్ హలీంలకు ఈ మాసంలో డిమాండ్ ఎక్కువగా ఉంటుంది. హైదరాబాద్ ముషీరాబాద్ ఆర్టీసీ ఎక్స్ రోడ్ లోని బావర్చి రెస్టారెంట్ లో బిర్యానీతో పాటు రంజాన్ మాసంలో హలీం రుచులను అందించేందుకు ముందుకు వచ్చినట్లు సంస్థ డైరెక్టర్ సల్మాన్ మన్సూరి తెలిపారు. ప్రతి ఏడాదిలానే ఈ ఏడాది కూడా బావర్చి రెస్టారెంట్ కస్టమర్లకు సాంప్రదాయ పద్దతుల్లో హలీం వంటకాల రుచులు అందించేందుకు ముందుకువచ్చిందన్నారు. మాంసం, నెయ్యి ,గోధుమలు, బియ్యం,మసాలాలు, డ్రై ఫ్రూట్స్ తో గంటల తరబడి ఉడికించి తయారు చేస్తున్నామని తెలిపారు. 31 ఏళ్ళుగా ఈ ప్రాంత ప్రజలకు రుచికరమైన హలీం వంటకాలను అందిస్తున్నట్లు సల్మాన్ మన్సూరి తెలిపారు.

## అసాధ్యాల్ని సుసాధ్యం చేసే దార్శనికుడు చంద్రబాబునాయుడు - ఎమ్మెల్యే గళ్ళా మాధవి

### శాసన సభలో తొలిసారి చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారం చేసి నేటి 47 ఏళ్ళు



అమరావతి( ప్రశ్న న్యూస్)ఎటువంటి అసాధ్యాల్ని అయిన సుసాధ్యం చేసే దార్శనికుడు చంద్రబాబునాయుడు అని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. శాసన సభలో తొలిసారి చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారం చేసి నేటి కీ 47 ఏళ్ళు అయిన సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి హర్షం వ్యక్తం చేస్తూ, గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ 1978లో 28 ఏళ్ల వయసులో ఎమ్మెల్యేగా ఎన్నికై శాసనసభలో ప్రవేశించాక ఇప్పటి వరకు ఆయన సుదీర్ఘ రాజకీయ ప్రస్థానం అత్యంత స్ఫూర్తిదాయకమని, పద్నాలుగేళ్లు ముఖ్యమంత్రిగా, పదిహేనేళ్లు ప్రతిపక్షనేతగా పనిచేయడం రాష్ట్ర చరిత్రలో ఇప్పటికీ రికార్డేనని ,ఆ రికార్డులను ఎవ్వరు బద్దలు కొట్టలేరని, ఆయన సాధించిన విజయాల్ని తెరచి చూస్తే వాటి వెనుక ఎన్నో త్యాగాలు, అవిశ్రాంత కృషి, క్రమశిక్షణ కనిపిస్తాయన్నారు.శ్రమదానం, ప్రజల వద్దకు పాలన, జన్మభూమి, పచ్చదనం-పరిశుభ్రత, గ్రామీణ మహిళల ఆర్థిక అభ్యున్నతికి డ్వాక్రాసంఘాల ఏర్పాటు, రైతుబజార్ల ఏర్పాటు వంటి అనేక కార్యక్రమాలు చేపట్టారన్నారు.ఆయన స్థాపించిన స్వయం సహాయక సంఘాలు గ్రామీణ పేద మహిళల జీవితాల్లో విప్లవాత్మక మార్పులు తెచ్చాయన్నారు.రాష్ట్రపతిగా అబ్దుల్ కలాం, ఎస్సీ వర్గానికి చెందిన జీఎంసీ బాలయోగిని లోక్‌సభకు స్పీకర్‌గా చేసిన ఘనత చంద్రబాబుదేనన్నారు. భారీ వర్షాలు, తుపానుల వంటి ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు 24 గంటల్లోపే అక్కడికి చేరుకుని పరిస్థితులు సాధారణ స్థితికి వచ్చేంతవరకు దగ్గరుండి పర్యవేక్షించిన ముఖ్యమంత్రిని ఆయనకు ముందు ఎవరినీ చూడలేదన్నారు. అభివృద్ధిని, సంక్షేమాన్ని సమతూకం చేసుకుంటూ పరిపాలనను పరుగులు పెట్టించారని ఎమ్మెల్యే గళ్ళా మాధవి కొనియాడారు. ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఖర్చుచేయాల్సిన అవసరం లేకుండా రాజధాని అమరావతి నిర్మాణానికి రైతుల నుంచి భూసమీకరణ విధానంలో రెండు నెలల్లోనే 33వేల ఎకరాలు సమీకరించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు.పట్టిసీమ ప్రాజెక్టును శరవేగంగా పూర్తి చేసారని, కరవు సీమ రాయలసీమకు సాగునీరు అందించారని, జగన్ పాలన తరువాత తీవ్ర నిరాశా నిస్పృహల్లో కూరుకుపోయిన యువతకు మళ్లీ భరోసా ఇచ్చి, ఉపాధి కల్పనకు బాటలు వేయడం, ఆర్థిక వ్యవస్థను మెరుగుపరచడం, అమరావతి, పోలవరం ప్రాజెక్టులను పూర్తిచేయడం, పెట్టుబడిదారుల్లో మళ్లీ విశ్వాసాన్ని పాదుకొల్పి పరిశ్రమల్ని తేవడం అంత ఆషామాషీ కాదు! సంక్షేమం, అభివృద్ధి మధ్య సమతూకం తప్పకుండా పాలనా రథాన్ని పరుగులు పెట్టించే సత్తా చంద్రబాబుకే ఉందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి కొనియాడారు.

## ట్రాఫిక్ సమస్యల దృష్ట్యా రోడ్ల విస్తరణ పనులు :పులి శ్రీనివాసులు



గుంటూరు (ప్రశ్న న్యూస్ )నగరంలో రోజు రోజు కు పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యల దృష్ట్యా రోడ్ల విస్తరణ పనులు నిర్వహించుటకు స్థానిక ప్రజలు సహాయ సహకారాలు అందించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ప్రజలను కోరారు. శనివారం కౌన్సిల్ సమావేశ మందిరం నందు వసంతరాయపురం ప్రధాన రహదారి విస్తరణ పై నెహ్రూ నగర్ ప్రధాన రహదారి విస్తరణకు సంబంధించి గృహాలు మరియు స్తలాలు కోల్పోతున్న స్థానిక ప్రజలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, గుంటూరు నగరంలో రోజు రోజు కు పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యల దృష్ట్యా మాస్టర్ ప్లాన్ ప్రకారం రోడ్ల విస్తరణ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ చొరవతో శంకర్ విలాస్ ఆర్.ఓ.బి, ఇన్నర్ రింగ్ రోడ్డు ఆర్.ఓ.బి, శ్యామల నగర్ ఆర్.ఓ.బి, పేరేచర్ల ఓవర్ బ్రిడ్జ్ మరియు నందివెలుగు రోడ్డులో అసంపూర్తిగా నిర్మించిన ఓవర్ బ్రిడ్జ్ పనులు పూర్తి చేయుటకు కేంద్ర ప్రభుత్వం నుండి అనుమతులు మరియు నిధులు మంజూరు చేయించారన్నారు. వసంతరాయపురం ప్రధాన రహదారిని డొంక రోడ్డు నుండి శారద కాలనీ ఆర్చి సెంటర్ వరకు, నెహ్రూ నగర్ ప్రధాన రహదారిని నెహ్రూ నగర్ రైల్వే గేటు నుండి సంజీవయ్య నగర్ రైల్వే గేటు వరకు మాస్టర్ ప్లాన్ ప్రకారం 60 అడుగుల రోడ్డుగా విస్తరించ వలసి ఉందన్నారు. కావున సదరు ప్రాంతాలలో గృహాలు మరియు స్థలాలు కోల్పోతున్న ప్రజలకు నిబంధనల ప్రకారం ప్రభావిత భవనాలు కోల్పోతే నగదు రూపంలో నష్టపరిహారం మరియు స్థలం కోల్పోతున్న వారికి టి.డి.ఆర్ బాండులను అందజేయుట జరుగుతుందన్నారు. కావున స్థానిక ప్రజలు సదరు రోడ్లను విస్తరించుటకు సహకరించాలని కోరారు. అనంతరం సదరు రోడ్ల విస్తరణకు సంబంధించి ఆయా ప్రాంతాలకు చెందిన ప్రజలు సలహాలు, సూచనలు మరియు అభ్యంతరాలను కమిషనర్ కి వివరించారు. సమావేశంలో డిప్యూటి కమీషనర్ సి.హెచ్ శ్రీనివాసరావు, సిటీ ప్లానర్ రాంబాబు, డి.సి.పి సూరజ్, ఎ.సి.పి మల్లిఖార్జున రావు, టి.పి.యస్ లక్ష్మణస్వామి, ఆయా ప్రాంతాల ప్రజలు పాల్గొన్నారు.

### నూతన ఓటరుగా దరఖాస్తు ఫారాలను

# పరిశీలించి పూర్తి చేయాలి

**రాజకీయ పార్టీల సమావేశం లో**

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



**మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్)** శనివారం కలెక్టర్ కార్యాలయం లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నూతన ఓటరు గా నమోదు చేసుకున్న ఫామ్ 6'7'8 లను పరిశీలించి పూర్తి చేయాలని పేర్కొన్నారు. బి ఎల్ ఏ లు, గ్రామ స్థాయి అధికారులు దరఖాస్తులను పెండింగ్ లో లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈవీఎంల మీద సందేహాలను నివృత్తి చేయడం జరిగిందని తెలిపారు , గత ఎన్నికలలో పోటీ చేసిన అభ్యర్థులు ఎక్స్పెండిచర్ సంబంధించిన నివేదికలు అందించని పక్షంలో వెంటనే అందజేయాలని సూచించారు, బూత్ లెవెల్ అధికారులు, బూత్ లెవెల్ అసిస్టెంట్ల లిస్టును అందజేయాలని రాజకీయ పార్టీ ప్రతినిధులకు కలెక్టర్ సూచించారుఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ మోడల్ ఇంటి నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్) మెదక్ ఎంపీడీవో కార్యాలయంలో ఇందిరమ్మ మోడల్ ఇంటి నిర్మాణాన్ని శనివారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ మోడల్ ఇంటి నిర్మాణ పనులను 45 రోజుల్లో పూర్తి చేయాలని గృహ నిర్మాణ శాఖ అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించి, పనుల పురోగతిని అంచనా వేశారు. ఇంటి నిర్మాణంలో నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఇందిరమ్మ మోడల్ హౌసింగ్ పథకం ద్వారా పేదలకు మంచి గృహాలు అందించడమే లక్ష్యమని తెలిపారు. పనుల్లో ఆలస్యం లేకుండా, నాణ్యతతో కూడిన నిర్మాణం జరగాలని అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పి.డి గృహ నిర్మాణ శాఖ మాణిక్యం, , ఈ.ఈ పి ఆర్ నరసింహులు,డి .ఈ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

**సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జె. మల్లికార్జున్**



మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్) రాష్ట్ర ప్రభుత్వం కార్మిక వర్గానికి ఇచ్చిన హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జె. మల్లికార్జున్ అన్నారు. శనివారం మెదక్ కేవల్ కిషన్ భవన్ లో సిఐటియూ జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశానికి ముఖ్య అతిథిగా వచ్చిన ఆయన మాట్లాడుతూ..ఎన్నికల సమయంలో అసంఘటిత కార్మికులు హమాలి, ట్రాన్స్ పోర్టు, భవన నిర్మాణ, ఇతర కార్మికలకు ఇచ్చిన హామీలు అమలు చేయలేదని మండిపడారు. గత ప్రభుత్వంలో 5 రకాల జి. ఓలు ఇచ్చిన, గెజిట్ చేయలేదని హైకోర్ట్ లో కేసు నడుస్తుందని గుర్తుచేశారు. ట్రాన్స్ పోర్ట్, హమాలి రంగంలో సంక్షేమ బోర్డు లేదని దీని మూలంగా వేలాది మంది తీవ్రంగా నష్టపోతున్నారని గుర్తుచేశారు. ఉన్నా భవన రంగంలోని సంక్షేమ బోర్డు నిధులు ప్రభుత్వం దారిమాలిస్తుందని గుర్తుచేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలలో ఒక్క మహిళలకు ఉచిత బస్సు తప్ప, ఏ ఒక హామీ అమలు కాలేదని విటాన్నింటి పరిష్కారం కోసం 21న ఛలో హైదరాబాద్ ధర్నా నిర్వహిస్తున్నట్లు దీనికి అధిక సంఖ్యలో కార్మికులు హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అజ్జమర్రి మల్లేశం, కడారి నర్సమ్మ, కడారి నాగరాజు, నాగేందర్ రెడ్డి, బాలమణి, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## అహోబిలేశ్వరులను దర్శించుకున్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్



అహోబిలం (ప్రశ్న న్యూస్ ) ప్రహ్లాదవరద స్వామి బ్రహ్మోస్తవల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ బ్రహ్మోత్సవాలలో భాగంగా దిగువ అహోబిలం శ్రీ ప్రహ్లాదవరద స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న విజయానంద్ కి ముద్రకర్త కిడాంబి వేణుగోపాలన్ పూర్ణకుంభ స్వాగతం పలికారు అనంతరం స్వామి స్వామి అమ్మవార్లను దర్శించుకున్న తరువాత ఆలయంలోని రంగ మండపంలో వేద ఆశీర్వాదం చేసారు. అహోబిలం మఠం లో 46వ పీఠాధిపతి వారిని దర్శించి మంత్రాక్షాతలు పొందారు విజయానంద్ వెంట నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గునియా, ఇతర పోలీస్ రెవిన్యూ అధికారులు, టీడీపీ యువనాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి డీఎస్పీకే ప్రమోద్, సిఐ మురళీధర్ రెడ్డి,ఎస్ఐ హరి ప్రసాద్ ఆళ్లగడ్డ తాసిల్దార్ జ్యోతి రత్నకుమారి రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు

### సప్న జనరల్ & ఫ్యాన్సీ స్టోర్

# ప్రారంభోత్సవంలో పాల్గొన్న

**మెదక్ మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి**



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) మెదక్ పట్టణంలో యాచాం గుండయ్య లక్ష్మణ్ నూతన భవనంలో ఏర్పాటు చేసిన స్వప్న జనరల్ అండ్ ఫ్యాన్సీ స్టోర్ ప్రారంభోత్సవ పూజ కార్యక్రమంలో పాల్గొని పూజలు చేసిన మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి. ఈ సందర్భంగా స్వప్న జనరల్ స్టోరీ యజమాని గుండయ్య మాజీ ఎమ్మెల్యే ని శాలువాతో ఘనంగా సన్మానించి వెంకటేశ్వర స్వామి మెమొంటోను అందజేశారు. అనంతరం తన మనవడి కోసం చేతక్ బ్యాటరీ స్కూటర్,టెడ్డీబేర్ని కొనుగోలు చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ లు బట్టి జగపతి,కృష్ణారెడ్డి, మున్సిపల్ తాజా మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్, నాయకులు ప్రభు రెడ్డి, లింగారెడ్డి, కృష్ణ గౌడ్, మాయ. మల్లేశం, సోములు, శంకర్, మధు, మహ్మద్, రఘు మరియు ఏడుపాయల దేవస్థానం మాజీ చైర్మన్ బాల గౌడ్, పాపన్నపేట మండలం తాజా మాజీ వైస్ ఎంపీపీ విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు కుమ్మరి. జగన్, తదితరులు పాల్గొన్నారు.

## స్వరాజ్య స్థాపనకై సనాతన ధర్మ పరిరక్షకుడు పవన్ కళ్యాణ్

**- తెలంగాణలో కూడా అడుగు పెట్టాలి అభిమానులు కొత్త కొండ రాజేశ్వర్**

**- జనసేన ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు నిజామాబాద్ జిల్లా అభిమానులు**

**- పాల్గొన్న కొత్తకొండ రాజేశ్వర్**




ధర్పల్లి(ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండలం ప్రాజెక్ట్ రామడుగు గ్రామం నుండి కొత్తకొండ రాజేశ్వర్ నిజామాబాద్ జిల్లా జనసేన అభిమాని ఆంధ్రాలోని కాకినాడ పిఠాపురంలో జరిగిన జనసేన జయకేతనంకు హాజరవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో మరో ఉద్యమం పురుడు పోసుకొనే సమయం ఆసన్నమైనదన్నారు. తెలంగాణ యువత తెగువతో ఎదురు చూస్తుంది నీరాక కోసం, నీతో ప్రయాణం కోసం. పదవి అనే వ్యామోహంతో అవినీతి పరుల నాయకుల అహంకారంతో ఉద్యమ బాటను మరిచిన ఈ నేల నీ రాక కోసం ఎదురు చూస్తుంది. ఉద్యమమే ఊపిరిగా అనే వారసత్వపు రక్తంతో తడిచిన ఈ నేల, నేడు పదవి అనే వారసత్వపు కరువుతో తల్లడిల్లుతుంది. నా తెలంగాణ రాష్ట్రం ఎందరో తల్లులకు కడుపుకోతను మిగిల్చింది కానీ నీకు పునర్జన్మ ఇచ్చింది. నా తెలంగాణ రుణం తీర్చే తరుణం ఆసన్నమైనదని జనసేన పార్టీ అభిమానులు కొత్త కొండ రాజేశ్వర్ అన్నారు.

## లచ్చన్న క్షేత్రస్థాయి పర్యటన...! విరాళాలు- ఆర్థికసాయం అందజేత...!!

**- చొప్పదండి నియోజకవర్గం సంక్షేమాభివృద్ధిని ఆకాంక్షిస్తున్న టీఎల్**

**-శ్రీ వేంకటేశ్వర స్వామి దివ్యాశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి**

**- ప్రముఖ సామాజిక వేత్త : తూడి లచ్చన్న**



గంగాధర, (ప్రశ్న న్యూస్) చొప్పదండి నియోజకవర్గం లోని రామడుగు,గంగాధర మండలాల్లో శనివారం ప్రముఖ సామాజిక వేత్త, టీఎల్ యువసేన అధినేత తూడి లచ్చన్న క్షేత్రస్థాయిలో పర్యటించి,పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. రామడుగు మండలం,వెలిచాల అనుబంధ గ్రామం గుడివెలుగులపల్లి గ్రామంలో స్వయంభూ నీలకంఠేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి రూ. 20 వేలు విరాళం,గంగాధర మండలంలోని గర్షకుర్తి గ్రామంలో నిర్వహిస్తున్న శ్రీ వేంకటేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాలకు హాజరై, ఆలయ అభివృద్ధి కోసం రూ.20 వేలు విరాళం, అదే గ్రామానికి



చెందిన కురుమ సామాజిక వర్గానికి ఆరాధ్యదైవమైన బీరప్ప ఆలయ అభివృద్ధి కోసం రూ.10 వేలు విరాళం,ఇటీవల మృతి చెందిన మొగులోజి బాలయ్య కుటుంబాన్ని పరామర్శించి, రూ.10 వేలు నగదు ఆర్థికసాయం అందజేసి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. శ్రీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు హాజరైన తూడి లచ్చన్నకు ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు ఘనంగా స్వాగతం పలికగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి,దర్శించుకున్నారు. దర్శనం అనంతరం అర్చకులు వేదోక్త ఆశీర్వచనం చేశారు. ఈ సందర్భంగా తూడి లచ్చన్న మాట్లాడుతూ చొప్పదండి నియోజకవర్గం సంక్షేమాభివృద్ధిని ఆకాంక్షిస్తున్నానని, శ్రీ వేంకటేశ్వర స్వామి దివ్యాశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. వారి వెంట ఆయా గ్రామాల ప్రజలు,టీఎల్ యువసేన సభ్యులు, తదితరులు ఉన్నారు.

## మేడ్చల్ మండల్ లో ఎస్ ఎఫ్ ఐ భారీ ర్యాలీ

**భగత్ సింగ్, రాజ్గురు, సుఖదేవ్ అమర వీరులను స్మరించుకుంటూ**




మేడ్చల్(ప్రశ్న న్యూస్) భగత్ సింగ్, రాజ్గురు, సుఖదేవ్ అమర వీరుల త్యాగాలను స్మరించుకోవడానికి వారి విప్లవాత్మక భావజాలాన్ని గుర్తుచేసేందుకు ఎస్ఎఫ్ఐ మేడ్చల్ మండల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించబడింది. విద్యార్థులు, యువకులు అధికసంఖ్యలో పాల్గొని జై భగత్ సింగ్ నినాదాలతో ర్యాలీ గగనభేరి మోగించిచారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హాజరైన ఎస్ఎఫ్ఐ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు అవినాష్. మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి కార్తీక్ మాట్లాడుతూ భగత్ సింగ్, రాజ్గురు, సుఖదేవ్‌లు చూపిన త్యాగ మార్గం మనకెప్పటికీ ఆదర్శప్రాయమైనది. విద్యార్థుల హక్కుల కోసం, నాణ్యమైన విద్య అందుబాటులోకి రావడానికి, అన్యాయానికి వ్యతిరేకంగా పోరాడే విధంగా వీరి స్ఫూర్తిని మనం అనుసరించాలి అని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ఎస్ఎఫ్ఐ మేడ్చల్ మండల్ కమిటీ బాధ్యులు కిరణ్,ప్రసాద్ ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారు. విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం, ప్రైవేటీకరణ, వ్యాపారీకరణకు వ్యతిరేకంగా పోరాడేందుకు ఎస్ఎఫ్ఐ కట్టుబడి ఉంటుందని వారు స్పష్టం చేశారు. ఈ ర్యాలీ ద్వారా విద్యార్థులు సామాజిక న్యాయం, లౌకికవాదం, సమాజవాదం సిద్ధాంతాలను పాటిస్తూ సమాజ మార్పు కోసం కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఐ మాజీ జిల్లా కార్యదర్శి ఎంపీ .నరేష్, జియం పీస్ జిల్లా కార్యదర్శి కొమురయ్య, సీఐటీయూ మండల నాయకులు రమేష్, నర్సింగ్ రావ్, జె. శ్రీనివాస్, ఎస్ ఎఫ్ ఐ మండల్ కమిటీ సభ్యులు సాయి చరణ్,రాకేష్ ,నీరజ్,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ కనకదుర్గ అమ్మవారి తిరునాళ్ళ మహోత్సవంలో పాల్గొన్న గొట్టిపాటి లక్ష్మీ



దొనకొండ( ప్రశ్న న్యూస్) ఉపాధి అవకాశాలు కల్పించి దొనకొండలో వలసలను నివారిస్తాం డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి వెనుకబడిన దొనకొండ ప్రాంతంలో ఉపాధి అవకాశాలు కల్పించేందుకు పారిశ్రామిక అభివృద్ధికి కృషి చేస్తున్నానని దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ తెలిపారు. దొనకొండ పట్టణం లో శ్రీ శ్రీ శ్రీ కనకదుర్గ అమ్మవారి తిరునాళ్ళ మహోత్సవం కార్యక్రమం లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా డా. లక్ష్మీ మాట్లాడుతూ. దొనకొండను అభివృద్ధి చేసే కార్యక్రమంలో భాగంగానే విద్యుత్ సోలార్ పార్కును ఈ ప్రాంతంలో ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తుంది. కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , ఐటీ శాఖ మంత్రి లోకేష్ బాబు సారధ్యంలో ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధి వైపు పరుగులు తీస్తుంది వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి లక్ష్యంగా మన ప్రభుత్వం అడుగులు వేస్తుంది విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ దొనకొండ ప్రాంతం రుద్రవరం గ్రామంలో 5500 ఎకరాలలో సోలార్ విద్యుత్తు పార్కును ఏర్పాటు చేసేందుకు కృషి జరుగుతుందని ప్రకటించడం ఈ ప్రాంతానికి వరంగా చెప్పవచ్చు ఈ ప్రాంతా అభివృద్ధికి అది ఎంతో దోహదపడుతుందని భావిస్తున్నాను.ఇప్పటికే దొనకొండలో విమానాశ్రయానికి కేటాయించిన ప్రాంతంలో పారిశ్రామిక అభివృద్ధికి కూడా కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తో మాట్లాడి కృషి చేయడం జరుగుతుందని ఆమె వివరించారు ఇందుకు ప్రజా సహకారం కూడా అవసరం అభివృద్ధి ప్రభుత్వాన్ని ఆదరిద్దాం కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేవాన్ని ప్రజలందరూ దీవించాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని అన్నారు.అదే స్ఫూర్తితో దర్శి ప్రాంతాన్ని కూడా అభివృద్ధి ప్రాంతంగా మార్చుకునేందుకు నిరంతరం చిత్తశుద్ధితో పనిచేస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో దర్శి నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ .లక్ష్మి ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ వారితో పాటు మాజీ ఎమ్మెల్యే నారాపుశెట్టి పాపారావు , దర్శి నగర పంచాయతీ చైర్మన్ నారాపుశెట్టి పిచ్చయ్య ఉన్నారు. దొనకొండ మండల టిడిపి అధ్యక్షులు నాగులపాటి శివ కోటేశ్వరరావు, నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షులు మోడీ వెంకటేశ్వర్లు, దొనకొండ పట్టణంలోని మరియు మండలంలోని వివిధ హోదాల్లో ఉన్న టిడిపి నాయకులు, మహిళలు టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి ఫలాలు ప్రతి ఒక్కరికి అందాలి: డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ

**మీ సమస్య మా పరిష్కారం ఇంటింటికి వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకుంటున్న దర్శి నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ లక్ష్మీ**




దర్శి (ప్రశ్న న్యూస్ )పట్టణంలో 1వ వార్డ్ లో ఇంటింటికి దర్శి రెవెన్యూ కార్యక్రమం లో బాగంగా ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు వస్తున్నాయా లేదా అని అడిగి తెలుసుకుని సంబంధిత అధికారులకు డా. గొట్టిపాటి లక్ష్మీ సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా డా.లక్ష్మీ మాట్లాడుతూ.నిజమైన లబ్ధిదారులు అందరికి ప్రభుత్వం పథకాలు అందేలా చూడాలని కోరారు. ఇల్లు లేని పేద వాళ్లకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయడం, పెన్షన్లు రాని పేదలకు గుర్తించి పెన్షన్లకు అప్లికేషన్లు పెట్టుకోవడం ఇలా ప్రతి పేదవానికి అవసరాలు తీర్చే ప్రభుత్వంగా మీ ఇంటికి మేము వచ్చి మీ సమస్యలు అడిగి తెలుసు కున్నారు.ఇది పేదల ప్రభుత్వం, ప్రజా ప్రభుత్వం ప్రజల బాగోగులు తెలుసుకోవడమే మన ప్రభుత్వ ద్వేయంగా అధికారులు పాలకులు ముందుకు వెళు తున్నారని ఆమె వివరించారు.దర్శి ప్రాంతాన్ని అభివృద్ధి ప్రాంతంగా మార్చేందుకు అధికార యంత్రాంగం సహకారంతో అనేక కార్యక్రమాలను ముందుకు తీసుకు వెళుతున్నట్లు ఈ సందర్భంగా అన్నారు.కూటమి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వంగా ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పన అభివృద్ధి కార్యక్రమాలను అందించడంతోపాటు ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా వివరించారు.ప్రతి పేదవాని కళ్ళల్లో ఆనందం చూడడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు , ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , ఐటీ శాఖ నారా లోకేష్ బాబు నిరంతరం ఆంధ్ర రాష్ట్ర పునర్నిర్మాణానికి అహర్నిశలు కృషి చేస్తున్నారు అని ఈ సందర్భంగా అన్నారు అదే స్ఫూర్తితో ప్రతి పేదవానికి ప్రభుత్వ ఫలాలు అందేందుకు కృషి చేయాల్సిన అవసరం అందరిపై ఉందని ఆ బాధ్యత నేను తీసుకుంటానని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమం లో దర్శి మండల ఎమ్మార్వో శ్రవణ్ కుమార్ , దర్శి మున్సిపల్ కమిషనర్ మహేష్ , దర్శి నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య మరియు రెవెన్యూ సిబ్బంది, మున్సిల్ సిబ్బంది ఉన్నారు. దర్శి నియోజకవర్గం మరియు టౌన్ లోని వివిద హోదాల్లో ఉన్న టిడిపి నాయకులు, మహిళలు మరియు టిడిపి, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# సూర్యలంక బీచ్ క్లీనింగ్ జరగాలి

**- జిల్లా ప్రత్యేక అధికారి కృతిక శుక్ల, కలెక్టర్ జై వెంకట మురళి**



బాపట్ల (ప్రశ్న న్యూస్) ప్లాస్టిక్ నిషేధంపై ప్రజలకు అవగాహన కల్పించాలని రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు కమిషనర్ మరియు జిల్లా ప్రత్యేక అధికారి కృతిక శుక్ల అన్నారు.
బాపట్ల సూర్యలంక బీచ్ లో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ బాపట్ల జిల్లాలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ స్వర్ణ కార్యక్రమాలు భాగా జరుగుతున్నాయని ఆమె చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను జిల్లాలో పర్యవేక్షించడానికి ప్రత్యేక అధికారులను నియమించిందన్నారు. జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై వివరాలు సేకరించి ప్రభుత్వానికి నివేదిక రూపంలో ఇస్తామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాలను అమలు చేస్తున్నారని వివరించారు. రాబోయే రోజుల్లో సింగపూర్, లండన్ లాంటి దేశాలకు దీటుగా మన రాష్ట్రంలో పారిశుద్ధ్య కార్యక్రమాలు అమలు చేయాలని ఆయన అన్నారు. మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాలు నిర్వహించడం పండుగ వాతావరణాన్ని కల్పిస్తుందన్నారు. ఈ సందర్భంగా సూర్యలంక బీచ్ క్లీనింగ్ కార్యక్రమంలో జిల్లా ప్రత్యేక అధికారి కృతిక శుక్ల, జిల్లా కలెక్టర్ జై వెంకట మురళి, శాసన సభ్యులు నరేంద్ర వర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు, పారిశుద్ధ కార్మికులు, అధికారులతో మానవహారం నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంపై విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, జిల్లా ఎస్పీ తుషార్ డూడి, జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవెన్యూ అధికారి జి. గంగాధర్ గౌడ్, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, జిల్లా అటవీ శాఖ అధికారి బీమయ్య, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి జెన్నెమ్మ, జిల్లా విద్యాశాఖ అధికారి పురుషోత్తం, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాసరావు, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ పద్మజ, తదితరులు పాల్గొన్నారు.

# ఆసుపత్రుల ఆవరణ పరిశుభ్రంగా ఉంచాలి

**- డిఎంహెచ్ఓ డాక్టర్ భాస్కరరావు**



**సీతానగరం (ప్రశ్న న్యూస్)** ఆసుపత్రుల ఆవరణలను పరిశుభ్రంగా ఉంచాలని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ భాస్కరరావు సూచించారు. ఈ మేరకు సీతానగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో శనివారం ఆయన పాల్గొన్నారు.సిబ్బందితో కలిసి పిహెచ్సీ ఆవరణలో చెత్తను ఊడ్చి శుభ్రం చేశారు.ఆసుపత్రి చుట్టుప్రక్కల పరిసరాలను పరిశీలించారు.నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని లేదంటే దోమలు వ్యాప్తి చెందుతాయని అన్నారు.అనంతరం పిహెచ్సీ ప్రాంగణంలో మొక్కలు నాటి నీరు పోశారు.పర్యావరణ పరిరక్షణలో మొక్కలు,చెట్లు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ నిర్వహించి అవగాహన కల్పించారు.డాక్టర్ భాస్కరరావు మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగం పర్యావరణను ఎంతో ప్రభావితం చేస్తూ మానవాళి, జీవరాసులకు తీవ్రమైన హాని కలిగిస్తుందన్నారు. ఒకసారి మాత్రమే ఉపయోగించే ప్లాసిక్ ఆరోగ్యం,పర్యావరణం పై ఎక్కువ ప్రభావం చూపుతుందన్నారు.ప్లాస్టిక్ లో ఉండే హానికర రసాయనాలు మనలో హార్మోన్ల సమతుల్యత మరియు వ్యాదులకు కారణమవుతాయన్నారు.కొన్ని ప్లాస్టిక్ భాగాలు క్యాన్సర్ కారకాలుగా మారే అవకాశం ఉందని,అలాగే పునరుత్పత్తి వ్యవస్థ,పిల్లల అభివృద్ధిని ప్రభావితం చేస్తుందని అన్నారు. ఈ అంశాలపై ప్రజల్లో ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలన్నారు. ఆసుపత్రి టాయిలెట్లు శుభ్రంగా ఉంచాలని,బయోమెడికల్ బిన్స్ వినియోగించాలన్నారు.పారిశుధ్య కార్మికుల ఆరోగ్యం పై శ్రద్ధ చూపాలన్నారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ పావని,డిఎస్ఓ శంకర్,సిహెచ్ఓ ఎస్వీ రణమ,సూపర్వైజర్స్ సత్యవతి,శర్మ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి సమస్యలకు ప్రత్యామ్నాయం సిద్ధం చేసుకోవాలి : మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి




**నంద్యాల(ప్రశ్న న్యూస్ )** వేసవిలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా పటిష్ఠమైన నివారణ చర్యలు చేపట్టాలని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, రోడ్లు భవనాలు మౌలిక సదుపాయాలు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆర్డబ్ల్యూఎస్, పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో వేసవి తీవ్రత దృష్ట్యా రూరల్, అర్బన్ ప్రాంతాల్లో సరఫరా చేయాల్సిన త్రాగునీటి సరఫరాపై ఏర్పాటు చేసిన సమావేశంలో న్యాయ, మైనార్టీ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, రోడ్లు భవనాలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖ మంత్రి బిసి జనార్దన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్యప్రకాష్ రెడ్డి, పాణ్యం శాసనసభ్యులు చరితరెడ్డి, నందికొట్కూరు శాసనసభ్యులు జయసూర్య, జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, డిఆర్ఓ రామునాయక్, సంబంధిత శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో త్రాగునీటి ఎద్దడిని నివారించడానికి, నీటి సరఫరాలో ఇబ్బందులు లేకుండా చూడటానికి ఆర్డబ్ల్యూఎస్, పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ అధికారులు పటిష్ట ప్రణాళిక రూపొందించుకొని తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వేసవి కారణంగా ప్రస్తుతం భూగర్భ జలాలు వేగంగా తగ్గిపోతున్న క్రమంలో వచ్చే వర్షాకాలం సీజన్ వరకు ప్రజలు ఇబ్బంది పడకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించడం జరిగిందన్నారు. తాగునీటి ఎద్దడిపై స్థానికంగా గ్రామాలలో ఉన్న సమస్యలను ప్రజలు ఎమ్మెల్యేలకు దృష్టికి తీసుకు రావడం జరిగిందన్నారు.
**తాగునీటి సమస్యలకు ప్రత్యామ్నాయం సిద్ధం చేసుకోవాలి. :** రేపు రాబోయే కాలంలో నంద్యాల జిల్లా వ్యాప్తంగా ఎక్కడ తాగునీటి సమస్య లేకుండా అధికారులు చూడాలన్నారు. వేసవిలో ఒక్కోసారి సడన్ గా భూగర్భ జలాలు తగ్గిపోవడం, బోర్లు పనిచేయకపోవడం వంటి సమస్యలు ఉత్పన్నమవుతాయని, అందుకు ముందుగానే ప్రత్యామ్నయం చూసుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉంటుదన్నారు. అలా ముందస్తుగా ప్రణాళిక బద్ధంగా వ్యవహరిస్తే ఏదైనా సమస్య వచ్చినప్పుడు ఒక రెండు రోజుల్లో పరిష్కరించవచ్చన్నారు. నీటి ఎద్దడి వంటి సమస్యలు తలెత్తినప్పుడు ఉద్యోగుల అశ్రద్ధ అలసత్వం వహిస్తే, ప్రజలు ఇబ్బంది పడితే అంతిమంగా అది ప్రభుత్వంపై వ్యతిరేకతకు కారణం అవుతుందన్నారు.

## స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో

# ప్రజలందరూ భాగస్వాములు కావాలి

**- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్**

**ప్లాస్టిక్ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు సహకరించండి - జిల్లా కలెక్టర్ రాజకుమారి**

నంద్యాల (ప్రశ్న న్యూస్ )రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములై పరిశుభ్రమైన రాష్ట్ర నిర్మాణానికి కృషి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పిలుపునిచ్చారు. శనివారం నంద్యాల పట్టణంలోని చిన్నచెరువు కట్ట వద్ద స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ర్యాలీ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జెండా ఊపి ప్రారంభించారు. స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర జిల్లా ఇంచార్జి స్పెషల్ అధికారి జె నివాస్, ఎమ్మెల్సీ ఇస్సాక్ బాషా, జిల్లా కలెక్టర్ రాజకుమారి, జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్, మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నీసా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ప్రభుత్వ కార్యదర్శి విజయానంద్ మాట్లాడుతూ ప్రతినెల మూడో శనివారం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలందరినీ భాగస్వామ్యం చేయడంతో పాటు ప్రతి ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచే విధంగా చర్యలు తీసుకొంటూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పరిశుభ్ర రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు సిఎస్ తెలిపారు. స్వర్ణ ఆంధ్ర %-% స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో చెత్తాచెదారం తొలగింపు, ప్లాస్టిక్ పేపర్లను తొలగించడం తదితర రకరకాల పరిశుభ్రత పనులు చేపట్టి స్వచ్ఛ ప్రదేశాలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఇందులో భాగంగానే చిన్నచెరువు కట్టపై ఉన్న చెత్తాచెదారాలను తొలగించడంతోపాటు వాకింగ్ ట్రాక్ ను మెరుగులు దిద్ది అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు వివరించారు. మన పరిసరాల పరిశుభ్రతతో పాటు, మనం పని చేస్తున్న ప్రదేశాలు, మన ఆలోచనలు కూడా పరిశుభ్రంగా ఉండాలని ఆయన సూచించారు. ఎప్పుడైతే అన్ని ప్రదేశాలలో పరిశుభ్రతకు స్థానం కల్పిస్తారో తద్వారా వార్డు, పట్టణం, జిల్లా, రాష్ట్రం పరిశుభ్రంగా ఉంటాయని ప్రధాన కార్యదర్శి స్పష్టం చేశారు. వ్యక్తిగతంగా పరిశుభ్రంగా ఉన్నట్లయితే పరిశుద్ధమైన ఆలోచనలు కూడా పెంపొందించుకోవచ్చన్నారు. ప్రతినెల ఒక కార్యక్రమం చొప్పున ఈ నెలలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం - పునర్వినియోగ వస్తువులను ప్రోత్సహించడం అనే థీమ్పై ప్రజల్లో అవగాహన కల్పించి ప్లాస్టిక్ రహిత సమాజంగా తీర్చిదిద్దాలని ప్రజల్లో విశ్వాసాన్ని నెలకొల్పారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామాలు, పట్టణాలలో పరిశుభ్రత కార్యక్రమాలు ముమ్మరం చేసి ప్రజలందరూ పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని అధికారులను సూచించారు. ప్రభుత్వం చేపట్టిన పరిశుభ్రత కార్యక్రమంలో ప్రజలందరూ వడివడిగా అడుగులు వేసి రాష్ట్రాన్ని పరిశుభ్రమైన రాష్ట్రంగా తీర్చిదిద్దాలని ఆయన కోరారు. అంతకుముందు చెరువుగట్టుపై మొక్కలు నాటే కార్యక్రమంలో సిఎస్ పాల్గొని మొక్కలను నాటి నీళ్ళు పోశారు. జిల్లా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతి నెలా 3 వ శనివారం నాడు నెలకొక థీమ్ చొప్పున పరిశుభ్రత కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఈ నెల సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం పునర్వినియోగ వస్తువులను ప్రోత్సహించడం అనే థీమ్పై ప్రజల్లో అవగాహన కల్పించి ప్లాస్టిక్ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు సహకరించాలని పిలుపునిచ్చారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రజలందరి చేత స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి స్పెషల్ అధికారి జె నివాస్, ఎమ్మెల్సీ ఇస్సాక్ బాషా, జిల్లా కలెక్టర్ . రాజకుమారి, జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్, మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నీసా తదితరులు పాల్గొన్నారు. మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి ఆర్డీఓ విశ్వనాథ్, ఇతర జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ని సంపూర్ణంగా నిషేదం

**- డాక్టర్.పేమ్మసాని చంద్రశేఖర్**

గుంటూరు (ప్రశ్న న్యూస్ ) ప్రజారోగ్యానికి, పర్యావరణానికి పెను ప్రమాదంగా మారిన సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ని సంపూర్ణంగా నిషేధించడంలో ప్రభుత్వానికి ప్రజలు సహకరించాలని మంత్రికేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి నెల 3వ శనివారం జరిగే స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా జిఎంసి ఆధ్వర్యంలో కాకాని రోడ్ వై జంక్షన్ దగ్గర జరిగిన జాతీయ రహదారి పరిశుభ్ర కార్యక్రమంలో కేంద్ర మంత్రి, నగర కమిషనర్ పులి శ్రీనివాసులు, గుంటూరు తూర్పు ఎంఎల్ఏ నసీర్ అహ్మద్, ఏపిఐడిసి చైర్మన్ డేగల ప్రభాకర్, జాయింట్ కలెక్టర్ భార్గవ తేజ, జిఎంసి డిప్యూటీ మేయర్ షేక్ సజిలా, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, అధికారులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ప్రజారోగ్యానికి క్యాన్సర్ వంటి వ్యాధుల కారకంగా అత్యంత ప్రమాదకరంగా మారిందని, ప్రజలు, ప్రభుత్వం సంయుక్త కార్యాచరణ ద్వారానే దీనిని అడ్డుకోగలమన్నారు. స్వచ్ఛమైన భూగర్భ జలాలను కూడా ప్లాస్టిక్ భూతం కలుషితం చేస్తుందన్నారు. రాజకీయ పార్టీల నాయకులు కూడా తమ ప్రచార, సభల్లో ప్లాస్టిక్ వినియోగం నిషేధించుకొని ఆదర్శంగా ఉండాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ప్రధాన మంత్రి, ముఖ్యమంత్రి స్థాయిలో ప్లాస్టిక్ నిషేధం, స్వచ్ఛతపై ప్రత్యేక దృష్టిసారించారన్నారు. ప్రతి ఇంటిలో, కమర్షియల్ సంస్థల్లో డస్ట్ బిన్లు ఏర్పాటు చేసుకోవడం, ప్రజారోగ్య కార్మికులు సేకరించిన వ్యర్థాలను డంపింగ్ యార్డ్ కి తరలించి, ప్రాసెస్ చేయడం ద్వారా గుంటూరు నగరాన్ని క్లీన్ నగరంగా తీర్చిదిద్దుకోవచ్చన్నారు. నగర కమిషనర్ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతి నెల 3 శనివారం ఒక థీమ్ తో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. ప్రస్తుతం సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేదంపై ప్రజలకు అవగాహన కల్గించాలని నినాదం ఇచ్చారన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేదంపై ఇప్పటికే జిఎంసి ఏప్రిల్ 1 నుండి సంపూర్ణంగా అమలు చేయడానికి కార్యాచరణ సిద్దం చేశామన్నారు. జాతీయ రహదారి వెంబడి ప్లాస్టిక్ వ్యర్థాలను కూడా ప్రణాళికాబద్దంగా శుభ్రం చేస్తున్నామని తెలిపారు. నగరంలో వార్డ్ సచివాలయాల వారీగా ప్రజలను, ప్రజా ప్రతినిధులను భాగస్వాములను చేస్తూ స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమం చేపట్టామన్నారు. తూర్పు నియోజకవర్గ శాసనభ్యులు మాట్లాడుతూ స్వచ్ఛతపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించాయన్నారు. ప్లాస్టిక్ వినియోగం వలన అనేక సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని, విద్యార్థులు ప్లాస్టిక్ ప్రమాదంపై అవగాహన కల్గి ఉండాలన్నారు. మొక్కల పెంపకం, పర్యావరణహిత వస్తువుల వినియోగంపై ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.అనంతరం విద్యార్థులు, అధికారులతో స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించి, జాతీయ రహదారి వెంబడి వ్యర్థాలను వారితో కలిసి శుభ్రం చేశారు. ఆటోనగర్ నుండి అగతవరప్పాడు డొంకను పరిశీలించి, గడ్డిపాడు రైల్వే గేటుకు ప్రత్యామ్నాయ రహదారిగా ఉంటుందని, రోడ్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని జిఎంసి ఎస్ఈని ఆదేశించారు. అలాగే బొంగరాలబీడు కార్మిక శాఖ స్థలాన్ని పరిశీలించి, ప్రజల అభిప్రాయాలు తెలుసుకొని, తదుపరి చర్యలపై అధికారులకు సూచించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు రిహాన పఠాన్, ముప్పవరపు భారతి, పి.సమత, అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటీ కమిషనర్లు సిహెచ్.శ్రీనివాస్, టి.వెంకట కృష్ణయ్య, ఎస్ఈ నాగ మల్లేశ్వరరావు, సిటి ప్లానర్ రాంబాబు, ఎంహెచ్ఓ డాక్టర్ రవిబాబు, భాష్యం రామక్రిష్ణ, సిమ్స్ భరత్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.



## టిడిపి నాయకులు క్షేత్రస్థాయిలో

# ప్రజలకు దగ్గరగా ఉండాలి

**ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలను అధికారులు దృష్టికి తీసుకెళ్లాలి**

**టిడిపి శ్రేణులకు ధర్మవరం ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ సూచన**

**27, 29, 39 వార్డు ప్రజలు, కార్యకర్తలతో సమావేశం**

**ఈ ప్రభుత్వంలో అర్హులైన అందరికీ ఇళ్లు అందుతాయి**



ధర్మవరం (ప్రశ్న న్యూస్ )తెలుగుదేశం పార్టీ శ్రేణులు తమ ప్రాంతంలో ప్రజలకు అందుబాటులో ఉండాలని వారి సమస్యలను ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ సూచించారు. ధర్మవరం టిడిపి కార్యాలయంలో 27, 29, 39 వార్డుల ప్రజలు, కార్యకర్తలతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కాలనీలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా హౌసింగ్, డ్రైనేజీ, రోడ్లు, తాగునీరు వంటి సమస్యలను పరిటాల శ్రీరామ్ దృష్టికి తీసుకొచ్చారు. వార్డుల వారీగా పరిస్థితి ఏంటన్నది శ్రీరామ్ ఆరా తీశారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ ఈ ప్రభుత్వంలో ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఇల్లు అందుతాయని స్పష్టం చేశారు. తాను పాదయాత్ర చేసిన సమయంలో ఇందిరమ్మ కాలనీలో రోడ్లు, డ్రైనేజీ సమస్యలను గమనించానని అవి పరిష్కారమయ్యే విధంగా అధికారులతో మాట్లాడతానని హామీ ఇచ్చారు. టిడిపి శ్రేణులు వారంలో రెండు రోజులు ప్రజా సమస్యల పరిష్కారం కోసం కేటాయించాలన్నారు. సమస్యలను తెలుసుకొని సచివాలయ సిబ్బందితో మాట్లాడి వాటిని పరిష్కారమయ్యేలా చూడాలన్నారు. సచివాలయ ఉద్యోగులతో స్నేహపూర్వక వాతావరణంలో ఉండాలని సూచించారు. టీడీపీ నాయకులు ఐక్యంగా ఉంటూ సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఐదేళ్ల దుర్మార్గం పరిపాలన తర్వాత ఇప్పుడు ప్రజాప్రభుత్వం వచ్చిందని ఈ ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చే విధంగా ప్రతి ఒక్కరు పనిచేయాలని శ్రీరామ్ సూచించారు.

## అసెంబ్లీలో సీఎం ప్రసంగాన్ని

# బాయ్ కాట్ చేసిన బీఆర్ఎస్ పార్టీ

**హైదరాబాద్** అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగాన్ని బీఆర్ఎస్ పార్టీ బహిష్కరించింది. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ని మార్చురీకి పంపాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను బీఆర్ఎస్ ఖండించింది. రేవంత్ రెడ్డి ప్రసంగాన్ని బాయ్ కాట్ చేసింది.

## మనందరం సంకల్పించి స్వచ్ఛ గుడివాడను

# రూపొందించుకుందాం

**- ఎమ్మెల్యే వెనిగండ్ల రాము**

**- స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర....ప్రతిజ్ఞలో పాల్గొన్న ఎమ్మెల్యే**



**గుడివాడ** ప్రజలందరు కలిసి సంకల్పిస్తేనే స్వచ్ఛ గుడివాడ రూపకల్పన సాధ్యమవుతుందని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు.గుడివాడ పురపాలక సంఘం ఆధ్వర్యంలో మెయిన్ రోడ్డులోని మున్సిపల్ పార్కులో శనివారం నిర్వహించిన స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పాల్గొన్నారు. ముందుగా మున్సిపల్ ఉద్యోగులు మరియు మెప్మా సిబ్బంది శ్రమదానం చేసి, పార్కులో చెత్తను తొలగించారు.
అనంతరం నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞలో ఉద్యోగులతో కలిసి ఎమ్మెల్యే రాము పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ... పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. దానిలో భాగంగా ప్రతిరోజు కొంత సమయం ప్లాస్టిక్ నివారిద్దాం అన్న నినాదంతో రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న అవగాహన కార్యక్రమాల్లో పాల్గొనడం సంతోషకరమన్నారు. ముఖ్యంగా అవగాహన లేమితో కొందరకి ఎక్కడ పడితే అక్కడ చెత్త వెయ్యడం అలవాటుగా మారిందన్నారు. ప్రజలు పాత అలవాట్లను మార్చుకొని పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కలిగి ఉంటే ఎన్నో ప్రయోజనాలు ఉంటాయని ఎమ్మెల్యే రాము అన్నారు.స్వచ్ఛ గుడివాడ రూపకల్పనకు ఎంతో ప్రయత్నిస్తున్నామన్నారు. ప్రజలకు అవగాహన కల్పించి, స్వచ్ఛ గుడివాడ రూపకల్పనలో మనందరం భాగస్వామ్యం అవుదామని మున్సిపల్ సిబ్బందికి ఎమ్మెల్యే రామ పులుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ బి.శ్రీనివాసరావు, సానిటరీ ఇన్స్పెక్టర్లు అప్పారావు, లావణ్య, టిడిపి నాయకులు పంద్రాజు సాంబయ్య, వడ్డాది నాగరాజు, ఎస్కే రబ్బానీ మున్సిపల్ ఉద్యోగులు, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగ విద్యార్థులకు ఉచితంగా రూ.10 లక్షల విలువైన పరికరాల అందజేత: జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్




**జగిత్యాల (ప్రశ్న న్యూస్)** దివ్యంగులను ప్రభుత్వం అన్నివిధాలుగా ఆదుకుంటుందని అలాగే వారిని తల్లి తండ్రులు ప్రోత్సహించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ తెలిపారు.జిల్లా సమగ్ర శిక్ష అలీంకో కార్పొరేషన్ ఆధ్వర్యంలో దివ్యాంగ విద్యార్థులకు ఉచిత పరికరాల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ తెలిపారు. శనివారం జగిత్యాల పట్టణంలోని ఓల్డ్ హైస్కూల్ లో ఏర్పాటు చేసిన అలీంకో కార్పొరేషన్ ఆధ్వర్యంలో దివ్యాంగుల విద్యార్థులకు జిల్లా విద్యా అధికారితో కలసి కలెక్టర్ సుమారు 10 లక్షల విలువైన పరికరాలను 120 మంది పిల్లలకు అందచేశామని తెలిపారు. జిల్లా సమగ్ర శిక్ష అలీంకో కార్పొరేషన్ ఆధ్వర్యంలో తరాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు అనేక పథకాలు ప్రవేశపెట్టిందని దానిలో భాగంగా ఈ పరికరాలను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.చిల్డ్రన్ స్పెషల్ నీడ్స్ స్కూల్లో చదువుతున్న అంగవైకల్యం వున్న విద్యార్థులకు ఆలింకా కార్పొరేషన్ ద్వారా .అలాగే తరువాత దశలో కూడా ఇంకా ఎవరైతే డిసిబిలిటీ పిల్లలు చదువుతున్న విద్యార్థులు ఉంటారో వారందరికి కూడా పరికరాలను అందజేస్తామని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులను తల్లిదండ్రులు, గురువులు వారిని ఆదర్శంగా తీర్చిదిద్ది ప్రోత్సహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో, మధు సూధన్, డిఈఓ రాము, డి డబ్ల్యు ఓ నరేష్, జిల్లా ప్లానింగ్ కో ఆర్డినేటర్ సత్యనారాయణ, సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

## కాక రమేష్ పెళ్లి వేడుకల్లో పాల్గొన్న చీకటి కార్తీక్




కొత్తగూడెం (ప్రశ్న న్యూస్) అంకంపాలెంలో జరిగిన యూత్ కాంగ్రెస్ నాయకులు కాకా రమేష్ వివాహ వేడుకల్లో పాల్గొన్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఐవైసి అధ్యక్షులు చీకటి కార్తీక్ వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట కసనబోయిన రామ్మూర్తి, వంశీ, సుమిత్, సందీప్, సతీష్, మరియు తదితరులు పాల్గొన్నారు

## స్వచ్ఛ సుందర జిల్లా అందరి లక్ష్యం కావాలి



**పార్వతీపురం (ప్రశ్న న్యూస్)** స్వచ్ఛ సుందర జిల్లాగా రూపుదిద్దుకునే విధంగా అందరి లక్ష్యం కావాలని జిల్లా ప్రత్యేక అధికారి డాక్టర్ నారాయణ భరత్ గుప్తా పిలుపునిచ్చారు. స్థానిక మున్సిపల్ మార్కెట్ వద్ద స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్, ఎమ్మెల్యే బోనెల విజయ చంద్ర, మున్సిపల్ ఛైర్ పర్సన్ బోను గౌరీశ్వరి తో కలసి ఒకసారి వినియోగించే ప్లాస్టిక్ నిషేధం అనే నినాదంతో అవగాహనా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వాతావరణ కాలుష్యానికి, ఆరోగ్యానికి ప్లాస్టిక్ సంచుల వినియోగం ఎంత హానికరమో ప్రతీ ఒక్కరికీ అవగాహన ఉండాలన్నారు. తమ వంతు భాద్యతగా ఇంటి పరిశుభ్రత పాటించాలన్నారు. గ్రామ, వార్డు ల పరిశుభ్రతకు భాగస్వామ్యం కావాలని కోరారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించడంతో ఆరోగ్యకర సమాజాన్ని నిర్మించవచ్చునని, తద్వారా రాష్ట్రం అభివృద్ధి దిశగా పయణించడంలో కీలకంగా నిలవవచ్చన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి స్వచ్ఛ సుందర జిల్లాగా రూపొందించేలా అందరూ కృషి చేయాలని సూచించారు. ప్లాస్టిక్ సంచులకు ప్రత్యామ్నాయంగా బట్ట సంచులు, స్టీల్ బాక్స్ లు వంటివి వాడకాన్ని అలవరుచుకోవాలని అన్నారు. తడి పొడి చెత్త సేకరణ చేసి వ్యర్థాల నుండి సంపద సృష్టించే విధంగా పారిశుధ్య కార్మికులు పూర్తిస్థాయిలో దృష్టి సారించాలని అన్నారు. అందరి సహకారంతో స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని పేర్కొన్నారు.

## మూడు అంబులెన్స్ లు అందించిన :ఎన్ పి సి ఐ



పార్వతీపురం (ప్రశ్న న్యూస్ )న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఎన్ పి సి ఐ పార్వతీపురం మన్యం జిల్లాకు మూడు అంబులెన్స్ లు అందించింది. ఈ అంబులన్స్ లను సాలూరు లో రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి ప్రారంభించగా, పార్వతీపురం లో జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ స్థానిక శాసన సభ్యులు బోనెల విజయ చంద్రతో కలసి శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పార్వతీపురం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి మరియు పార్వతీపురం సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, సీతంపేట ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి పాలకొండ సబ్ కలెక్టర్ సి యశ్వంత్ కుమార్ రెడ్డి, న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా – కొవ్వాడ అణువిద్యుత్ కేంద్రం ప్రాజెక్టు డైరెక్టర్ రవి కామత్, అసోసియేట్ డైరెక్టర్ కెవిఎస్ బివి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సహ చట్టం దరఖాస్తుకు సర్వీసు పుస్తకం

# వెల్లడి చేసిన ఆంధ్రప్రదేశ్ వైద్య శాఖ

### - అవినీతి ఆరోపణలు ఉండడంతో ఎస్ఆర్ అందించిన పౌర సమాచార అధికారి



సమాచార హక్కు చట్టం సీనియర్ కార్యకర్త గంగాధర కిశోర్ కుమార్ తో కేశగాని శంకర్(దాచిన చిత్రం)

**భద్రాద్రి బ్యూరో (ప్రశ్న న్యూస్)** సమాచార హక్కు చట్టం కింద ప్రభుత్వ ఉద్యోగులు సర్వీసు పుస్తకాన్ని ఇవ్వాలా వద్దా ? అనే విషయంలో రాష్ట్రాల సమాచార కమీషన్లు, ఉన్నత న్యాయస్థానాల నిర్ణయాలపై సమాచార హక్కు కార్యకర్తల్లో రకరకాల సందేహాలు పరస్పర విరుద్ధమైన అభిప్రాయాలు చోటు చేసుకుంటూనే ఉన్నాయి. ఒక ప్రభుత్వ ఉద్యోగి యొక్క సర్వీసు పుస్తకాన్ని సమాచార హక్కు చట్టం క్రింద ఇవ్వాలా వద్దా అనే ఖచ్చితమైన సమాధానం ఇప్పటివరకూ ఎవ్వరూ ఇవ్వలేదనే చెప్పవచ్చు. అయితే ఒక ప్రభుత్వ ఉద్యోగి అవినీతికి పాల్పడినప్పుడు సర్వీసు పుస్తకంతో దానికి సంబంధించిన ప్రత్యక్ష సంబంధం ఉన్నప్పుడు ఉద్యోగి యొక్క సర్వీసు పుస్తకాన్ని సమాచార హక్కు చట్టం క్రింద అందివ్వడానికి సందేహించాల్సిన అవసరం లేదని ఆంధ్రప్రదేశ్ వైద్య ఆరోగ్య శాఖ అధికారులు నిరూపించారు. తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఒక సమాచార కార్యకర్త వేసిన దరఖాస్తు విషయంలో అనేక తర్జన భర్జనల అనంతరం అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న ఉద్యోగి యొక్క సర్వీసు పుస్తకాన్ని అందించారు వైద్య ఆరోగ్య శాఖ అధికారులు. ఈ నిర్ణయం సమాచార హక్కు కార్యకర్తల్లో ఉత్సాహం నింపుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు.

### తెలంగాణ నుండి ఆంధ్రాకు కలిసిన అవినీతి లింకు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో కారుణ్య నియామకం కింద జూనియర్ అసిస్టెంటుగా విధుల్లో చేరిన ఒక ఉద్యోగికి సంబంధించి కుటుంబ సభ్యుల ధ్రువీకరణ పత్రం జారీ చేయడంలో తీవ్రమైన అవినీతి జరిగిందని ఖమ్మం జిల్లాకు చెందిన కేసాగాని శంకర్ అనే సమాచార కార్యకర్త భద్రాద్రి మరియు ఖమ్మం జిల్లాల వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయాలకు సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు చేశాడు. అధికారులు ఇచ్చిన సమాచారం ప్రకారం కారుణ్య నియామకం కింద జూనియర్ అసిస్టెంటుగా విధుల్లో చేరిన ఉద్యోగి, తాను ఉద్యోగం పొందడానికి తప్పుడు కుటుంబ సభ్యుల ధ్రువీకరణ పత్రాన్ని సమర్పించినట్లు స్పష్టంగా తేలింది. తన తండ్రి మరణించినప్పటికి పినతల్లి కూడా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అల్లూరు సీతారామరాజు జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో హెల్త్ సూపర్వైజర్ గా ప్రభుత్వ ఉద్యోగం చేస్తోంది. కానీ ఆమె ఇద్దరు పిల్లలను కూడా తన కుటుంబ సభ్యుల ధ్రువీకరణ పత్రంలో చేర్చి వారికి తానే ఆధారం అయినట్లు తెలంగాణ వైద్య ఆరోగ్య శాఖకు పంగనామాలు పెట్టాడు. అయితే ఈ వివరాలు బయటకు వచ్చిన తర్వాత కూడా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడం విశేషం.

### సీనియర్ యాక్టివిస్టుల సలహాలతో పట్టు వదలని ప్రయాణం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో కారుణ్య నియామకం కింద జూనియర్ అసిస్టెంటుగా విధుల్లో చేరిన ఉద్యోగి తన పినతల్లి ఇద్దరు పిల్లలను కూడా తన తోడబుట్టిన వారీగా చూపిస్తూ అధికారులను మోసం చేసి ఉద్యోగం సంపాదించాడు. అయితే ఈ విషయం ఉన్నతాధికారులకు సైతం తెలిసే జరిగిందని ఆ శాఖలోని కొందరు ఉద్యోగులు మాట్లాడుకుంటున్నారు. దీంతో కేసాగాని శంకర్ సదరు ఉద్యోగి యొక్క మూలాలను శోధించడం మొదలుపెట్టాడు. తెలంగాణకు చెందిన సీనియర్ యాక్టివిస్టు గంగాధర కిశోర్ కుమార్ ని సంప్రదించి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని అల్లూరు సీతారామరాజు జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో హెల్త్ సూపర్వైజర్ గా ఉద్యోగం చేస్తున్న సదరు ఉద్యోగి యొక్క పినతల్లి సర్వీసు పుస్తకాన్ని గురించి సమాచార హక్కు చట్టం కింద జిల్లా వైద్య ఆరోగ్య శాఖకు దరఖాస్తు చేశాడు. గతంలో కేంద్ర సమాచార కమిషన్ సర్వీసు పుస్తకంపై వెలువరించిన తీర్పులు చూపిస్తూ అధికారులను ఒప్పించడంతో కొన్ని రోజుల తర్జన భర్జనల తర్వాత ఎట్టకేలకు అధికారులు ఉద్యోగి యొక్క సర్వీసు పుస్తకాన్ని ఇవ్వడానికి అంగీకరించారు. పక్క రాష్ట్రం నుండి ఉద్యోగి సర్వీసు పుస్తకాన్ని సైతం వెలుగులోకి తెచ్చిన కేసాగాని శంకర్ కు స్వరాష్ట్రంలో మాత్రం ఇబ్బందులు తప్పడం లేదు. సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తులు చేసినందుకు చేస్తున్న ఉద్యోగం నుండి అన్యాయంగా ఉద్వాసన పలికారు అధికారులు. అంతమాత్రమే కాకుండా తప్పుడు కేసులు పెట్టి కోర్టుల చుట్టూ తిప్పుతున్నారు.

### తప్పుల తడకగా సర్వీసు పుస్తకం

ఎంతో కష్టపడి సాధించిన సర్వీసు పుస్తకాన్ని పరిశీలిస్తే సదరు మహిళా ఉద్యోగి తనకు సంబంధించి అతి ముఖ్యమైన వివరాలను తన ఎస్.ఆర్ లో నమోదు కాకుండా అధికారులను బోల్తా కొట్టించినట్లు తెలుస్తుంది. తెలంగాణ వైద్య ఆరోగ్య శాఖలో కారుణ్య నియామకం పొందిన జూనియర్ అసిస్టెంట్ యొక్క కుటుంబ సభ్యుల ధ్రువీకరణ పత్రంలో తన ఇద్దరు పిల్లల వివరాలు ఉండగా, తన సర్వీసు పుస్తకంలో మాత్రం పిల్లల వివరాలు లేవు. కానీ రెండు సార్లు, అంటే 1998 సంవత్సరంలో ఒకసారి, 2000 సంవత్సరంలో మరొకసారి నాలుగు నెలల చొప్పున ప్రసూతి సెలవులు తీసుకున్న వివరాలు నమోదై ఉన్నాయి. అంతేకాకుండా 2003 లో ఒక ఆత్మహత్య ప్రేరేపిత కేసులో నాలుగు నెలలు వరంగల్ సెంట్రల్ జైలుకు వెళ్లిన వివరాలు కూడా సర్వీసు పుస్తకంలో నమోదు కాకుండా అధికారులను మేనేజ్ చేసినట్లు తెలుస్తుంది. నామిని వివరాలు, ఉద్యోగి యొక్క ఎంప్లాయ్ ఐడి తదితర అంశాలు లేవు. అతి ముఖ్యమైన అంశాలు నమోదు కాకుండా ఇన్నేళ్ళు మేనేజ్ చేస్తూ వచ్చిన ఉద్యోగి సమాచార హక్కు చట్టానికి దొరికిపోయింది. సర్వీసు పుస్తకాన్ని పరిశీలించిన అధికారులు సైతం ముక్కున వేలేసుకున్నారు. మరోవైపు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో కారుణ్య నియామకం కింద జూనియర్ అసిస్టెంటుగా విధుల్లో చేరిన ఉద్యోగి తాను ఉద్యోగం సంపాదించడానికి తన కన్నతల్లి మరణాన్ని కూడా అవకాశంగా వాడుకున్నాడు. తన తల్లి మరణించింది 1997 లో ఉమ్మడి ఖమ్మం జిల్లా కుక్కునూరు మండలం కొండపల్లి గ్రామంలో ఐతే, మరణ ధృవీకరణ పత్రాన్ని మాత్రం 2004 జులై 19లో మరణించినట్లు తోటపల్లి గ్రామం నుండి, కుటుంబ సభ్యుల ధ్రువీకరణ పత్రాన్ని భద్రాచలం వి.ఆర్ఓ. తో సర్టిఫై చేయించి భద్రాచలం మండల తహసీల్దార్ కార్యాలయం నుండి సంపాదించాడు. ఈ మాయాజాలంలో కొన్ని పత్రాలు నఖిలీవి కాగా మరికొన్ని లంచాలకు అలవాటు పడ్డ అవినీతిపరులైన అధికారులు ఇచ్చినవి. వైద్య శాఖలో ఇంత భారీ స్థాయిలో అవినీతి జరుగుతున్నా అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. ఇదే శాఖలో మరి కొంతమంది కూడా తప్పుడు విద్యార్హత పత్రాలతో ఉద్యోగాలు సంపాధించినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. అయితే ఉన్నతాధికారుల సహాయ సహకారాలు ఉండడంతో అక్రమార్కులు నిర్భయంగా తిరుగుతున్నారు.

## ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాలను

# తనిఖీ చేసిన అధికారి కృతిక శుక్ల



బాపట్ల (ప్రశ్న న్యూస్)ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని ఏపీ రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు కమిషనర్, జిల్లా ప్రత్యేక అధికారి కృతికా శుక్లా తెలిపారు. బాపట్ల పట్టణం బాపట్ల జూనియర్ కళాశాలలోని పరీక్షా కేంద్రాన్ని జిల్లా ప్రత్యేక అధికారి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షల తీరు, పరీక్షా కేంద్రంలో వనరులను ఆమె పరిశీలించారు.ఇంటర్మీడియట్ పరీక్షలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా యంత్రాంగం పకడ్బందీగా చర్యలు తీసుకుందని ప్రత్యేక అధికారి చెప్పారు. బాపట్లలోని అన్ని పరీక్ష కేంద్రాలలో ప్రశాంతంగా పరీక్షలు జరిగాయన్నారు. విద్యార్థులకు ఎలాంటి సమస్యలు రాకుండా యంత్రాంగం చర్యలు తీసుకుందన్నారు. జిల్లాలో 36 పరీక్షా కేంద్రాలలో ఇంటర్మీడియట్ ప్రధమ, ద్వితీయ సంవత్సరం పరీక్షలు జరిగాయని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ప్రత్యేక అధికారికి వివరించారు. 7,979 మంది విద్యార్థులు ద్వితీయ సంవత్సరం ఇంటర్మీడియట్ పరీక్షలు రాయాల్సి ఉండగా 7,710 మంది విద్యార్థులు హాజరయ్యారన్నారు. మిగిలిన 269 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు జిల్లా కలెక్టర్ జిల్లా ప్రత్యేక అధికారి దృష్టికి తెచ్చారు.వారి వెంట జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, కళాశాల ప్రధానాచార్యులు జి కోటేశ్వరరావు, పరీక్షా కేంద్రం సి ఎస్ టి.భవాని, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా సమగ్ర అభివృద్ధి లక్ష్యం కావాలి




**పార్వతీపురం( ప్రశ్న న్యూస్)** జిల్లా సమగ్ర అభివృద్ధి లక్ష్యం కావాలని జిల్లా ప్రత్యేక అధికారి డా. నారాయణ భరత్ గుప్తా పిలుపునిచ్చారు. శనివారం జిల్లా పర్యటనకు విచ్చేసిన ప్రత్యేక అధికారి కలెక్టర్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం స్వర్ణాంధ్ర దిశగా అభివృద్ధి సాధన లక్ష్యంగా అడుగులు వేస్తుందని అన్నారు. పార్వతీపురం మన్యం జిల్లా సైతం అభివృద్ధి దిశగా అడుగులు వేయాలని చెప్పారు. 2047 నాటికి వికసిత రాష్ట్రం కావాలని ఆయన అన్నారు. ప్రతి రంగంలో అభివృద్ధి కనపడాలని ఆయన పేర్కొన్నారు. విజన్ డాక్యుమెంట్ మేరకు కనీసం 15 శాతం అభివృద్ధి సాధించాలని, అందుకు తగిన విధంగా కార్యాచరణ పక్కాగా ఉండాలని ఆయన స్పష్టం చేశారు. జిల్లాలో ప్రాథమిక రంగాల అభివృద్ధికి అవకాశం అధికంగా ఉందని ఆయన పేర్కొన్నారు. వ్యవసాయ భూమి, నీటి వనరులు సక్రమంగా వినియోగించుకోవడం వలన లక్ష్య సాధనకు అవకాశం ఉంటుందని ఆయన చెప్పారు. స్వర్ణ ఆంధ్రా స్వచ్ఛ ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామం పరిశుభ్రంగా ఉండాలని అన్నారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టాలని ఆయన ఆదేశించారు. సంబంధిత నివేదికలను పూర్తిస్థాయిలో సమర్పించాలని ఆయన పేర్కొన్నారు. స్వచ్ఛ సుందర పార్వతిపురం కార్యక్రమం ఆవిష్కృతం కావడానికి ప్రతి ఒక్కరు అంకితభావంతో పనిచేయాలని ప్రత్యేక అధికారి అన్నారు.

# కలసికట్టుగా పనిచేద్దాం

## పార్టీని బలోపేతం చేసుకుందాం

- ప్రతిపక్షంలోనే నాయకత్వ లక్షణాలు బయటకువస్తాయి
- చిన్న, చిన్న విభేదాలు పక్కనపెట్టి అందరూ ఏకం కావాలి
- పోరాడే సమయం వచ్చింది ప్రజల పక్షాన పోరాటం చేయాలి
- ఆత్మీయ సమావేశంలో చెవిరెడ్డి మోహిత్ రెడ్డి



**పాకాల (ప్రశ్న న్యూస్)** రాజకీయాల్లో కలసికట్టుగా పనిచేస్తే అద్భుత విజయాలను సొంతం చేసుకోవచ్చు గత ఎన్నికల్లో ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి పనిచేశారు. ప్రజలు మార్పు కోరుకున్నారు అధికారం పోయింది. మళ్లీ అధికారంలోకి వచ్చేంత వరకు మన ప్రజల తరపున పోరాటం చేయాలి ఇప్పుడు మనకు పోరాడే సమయం వచ్చింది కలసికట్టుగా పనిచేద్దాం.క్షేత్ర స్థాయిలో పార్టీని బలోపేతం చేసుకుందాం మన పార్టీలో నాయకుల మధ్యన ఏదైనా చిన్న, చిన్న విభేదాలు వుంటే కూర్చుని పరిష్కరించుకుందాం. ఒక కుటుంబంలో నలుగురు మధ్యన విభేదాలు వస్తుంటాయి అలాగని ఆ కుటుంబంలో ఎవ్వరికి ఆపద వచ్చినా అందరూ ఒక్కటవుతారు అలాగే మన పార్టీ కూడా ఒక కుటుంబం వంటిది చిన్న పాటి విభేదాలను పక్కనపెట్టి అందరూ ఐక్యతతో కలసిరావాలి ప్రతిపక్షం మన పార్టీకి కొత్త ఏమీ కాదు పోరాటాలతో పుట్టిన పార్టీ పోరాడటంలో జగనన్నను మించిన వారు ఎవ్వరు లేరు ఆయనే మనందరికీ స్ఫూర్తి. ఇప్పుడు మనకు పోరాడే సమయం వచ్చింది. ప్రజల పక్షాన కలసి మెలసి పోరాడుదాం.ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి బలంగా తీసుకువెళదాం. మీలో ఒక్కనిగా మీ కుటుంబం సభ్యునిగా ఎవ్వరికి ఎప్పుడు ఏ అవసరం వచ్చినా అందుబాటులో ఉంటా ఎప్పుడూ పార్టీ కార్యక్రమాలే కాదు. వ్యక్తిగతంగా ఏ కార్యక్రమానికి పిలిచినా వస్తా మనమందరం కలసి మెలసి పనిచేసి జగనన్నను మరోసారి ముఖ్యమంత్రి పీఠం మీద కూర్చోబెట్టాలి. అంటూ చంద్రగిరి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్ రెడ్డి వెల్లడించారు.ఈ కార్యక్రమంలో పాకాల మండల పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మహానంది ఆలయంలో వ్యాపారిగా మారిన పూజారి

- ఆలయ అభివృద్ధిని పక్కనపెట్టి సొంత అభివృద్ధికి పాకులాడుతున్న ఆలయ అధికారులు, పూజారులు
- మహానంది శివయ్య సాక్షిగా విలేఖరి నీ దూషించిన పూజారి
- సినీ నటుడు నందమూరి బాలకృష్ణ డైలాగుల తో భయపెట్టిన పూజారి
- నన్ను ఒక వైపే చూశావు. రెండో వైపు చూస్తే మాడి మసయిపోతావు అంటూ హెచ్చరికలు
- దేవాలయంలో అనధికార విక్రయాలపై వార్తలు రాయకూడదా.? - మహానంది లో ఈఓ, ఏ ఈ ఓ ఏమి చేస్తున్నారు







**నంద్యాల( ప్రశ్న న్యూస్)** అని రాష్ట్రంలో మహానంది మరో చరిత్ర సృష్టించింది.సమాజంలో అధికారులు,రియల్ ఎస్టేట్ వ్యాపారులు,మట్టి మాఫియా,రేషన్ మాఫియా,రాజకీయ నాయకులు పాత్రికేయులను బెదిరించడం అందరికీ తెలిసిన విషయమే.తాజాగా మహానందిలో ఒక పూజారి సీనియర్ పాత్రికేయుడు ఒకరిని బెదరించడం సంచనలంగా మారింది.దేవాలయం లో అనధికారికంగా కొన్ని వస్తువులు ఒక పూజారి విక్రయిస్తుండగా ఫోటో తీయడానికి వెళ్ళినా సదరు పాత్రికేయుడిని బెదిరించడం విశేషం.ఒక సినిమాలో నందమూరి బాలకృష్ణ చెప్పిన డైలాగ్ తో ఆ పత్రికేయునికి హెచ్చరికలు జారీ చేయడం విశేషం.ఫోటోలు పెట్టీ వార్త ఇస్తే నా గురించి నీకు తెలియదు నన్ను ఒక వైపే చూసి ఉంటావు,రెండవ వైపు చూశావంటే మాడి మసి అయిపోతావని బెదిరించినట్లు సమాచారం.వివరాల్లోకి వెళితే మహానంది దేవస్థానంలో ప్రభుత్వ నిభందనలు మేరకు ఎలాంటి వస్తువులు అయినా టెండర్ దక్కించుకొని వ్యాపారాలు చేయాల్సి ఉంది.దేవాలయ నిభందనలు తుంగలో తొక్కి వినాయక దేవాలయంలో అనుమతులు లేకుండా నరదిష్టి,నరా ఘోష,వాస్తు యంత్రాలు, ఏక ముఖి,ద్వి ముఖి, చతుర్ ముఖి,పంచ ముఖాల రుద్రాక్షలు,నవ రత్న మాలలు,రుద్రాక్షలు కల్గిన మాలలు,టైగర్ స్టోన్ మాలలు,స్పటిక మాలలు,రుద్రాక్ష మాలలు తో పాటు ఆధ్యాత్మిక వస్తువులు అనుమతులు లేకుండా విక్రయాలు కొన్నేళు ్లగా సాగిస్తున్నారు.యంత్రాలు ఒక్కొక్కటి 250 రుద్రాక్షలు 100 నుంచి 1000 వరకు విక్రయిస్తున్నారు.కొన్నేళ్లుగా ఈ తతంగం జరుగుతున్నా అధికారులు ఏమి చేస్తున్నారో అర్థం కానీ పరిస్థితి.దేవాలయంలో ఎందరో అధికారులు ఉన్నా అందరి తో చీకటి ఒప్పందాలు కుదుర్చుకుని వ్యాపారాలు సాగిస్తున్నా పట్టించుకోకపోవడం విశేషం.మహానంది దేవాలయం అంటేనే నిలువు దోపిడి అని భక్తులు వాపోతున్నారు.చివరికి ఉచిత దర్శనం కూడా లభించడం లేదని భక్తులు వాపోతున్నారు.చెప్పుల స్టాండ్,సెల్ ఫోన్,లగేజీ వద్ద భక్తులను నిలువు దోపిడి చేస్తున్నారు.మరో వైపు భక్తుల మనోభావాలను ఆసరాగా చేసుకొని ఇక్క ఇవన్నీ కొనకపోయినా,దీపాలు,యంత్రాలు తీసుకోక పోతే మీకు అశుభం కలుగుతుందని భక్తులకు చెప్పడంతో భయపడి కొందరు భక్తులు వారు చెప్పినా విధంగానే కొనుగోలు చేస్తున్నారు.నవగ్రహాల వద్ద 9 నవగ్రహాలకు 45 అండగా చిల్లర లేదని 50 తీసుకుంటున్నారు.మరో వైపు నాసిరకం నూనెలు వాడుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.తెలిసిన వారికి మాత్రం మంచి నూనె దీపాలు ఇస్తున్నారు.రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా నవగ్రహాలకు దీపాలు వెలిగించాలనే నిభందనలు లేవు.మహానందిలో మాత్రమే ఎందుకు పెట్టారని కొందరు కర్నాటక భక్తులు పేర్కొంటున్నారు.ఆ ప్రక్కనే శ్రీ ఆంజనేయస్వామి తాయత్తులు కట్టుకుంటే శుభం కలుగుతుందని,లేకపోతే ఆ స్వామి ఆగ్రహానికి గురవుతారని పూజారులు బయపెడుతున్నారని కొందరు భక్తులు పేర్కొంటున్నారు.ఇక గర్భ గుడిలోకి వెళ్లి పూజలు చేయాలంటే దేవస్థానానికి డబ్బు చెల్లించాలి.ఇక్కడ మరో దోపిడీ వారి భక్తులు, వీరి భక్తులు అంటూ లోపలకు పంపించి దేవస్థానానికి డబ్బు కట్టక పోయినా వారి వద్ద డబ్బు తీసుకొని పూజలు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.గతంలో అధికారులకు,పూజరుల మధ్య హారతి పల్లెం సమస్య అంటే పూజారులు ప్రతి నెల అధికారులకు హారతిపల్లెంలో వచ్చే డబ్బులో వాట ఇవ్వకపోవడంతో కొద్ది రోజులు హారతికి మంగళం పాడిన విషయం తెలిసిందే.పూజారులు సైతం హారతి పళ్ళెం పెట్టుకోవటానికి అధికారులకు ఇచ్చే మాములు టెండర్ పాడినట్టు పడుకున్నారనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.హారతిలో భక్తులు వేసే డబ్బులు హుండీ లో వేయకూడదా.హారతి పళ్ళెంలో భక్తులు సమర్పించే డబ్బులు కానుకలు పూజారులకేనా.జీతాలు తీసుకుంటూ హారతి పళ్ళెం డబ్బులు పూజరులకే సొంతమా.ఇదే కాదండోయ్ లడ్డూ ప్రసాదం లో అవకతవకలు జరిగి కొందరు సస్పెండ్ కావడం,ప్రసాదం కౌంటర్లో అనధికార వ్యక్తులు విక్రయాలు చేస్తున్నా అధికారులు కళ్ళు ముసుకోవడం విశేషం.మరో విచిత్రం ఏమంటే అక్కడే పని చేసి సస్పెండ్ అయిన అధికారులు కు తిరిగి అక్కడే పోస్టింగ్స్ ఇవ్వడం విశేషం.దేవస్థానం ఆదాయ,వివరాలు గోప్యం.గతంలో అమ్మవారికి సమర్పించే ఖరీదైన పట్టు చీరల స్థానంలో అదే రంగు ఉన్న నాసిరకం పట్టు చీరలు పెట్టీ ఖరీదైన చీరెలు రాష్ట్రంలోని ఒక చీరెలు వ్యాపారికి గుంప గుట్టుగా విక్రయిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.కొందరు ఇంకొక అడుగు ముందుకు వేసి భక్తుల విరాళాలు నకిలీ పుస్తకాలు పెట్టీ విరాళాలు నొక్కేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో ఉన్నాయి.చివరకు ఒక ఈఓ ను అన్నంలో మందు కలిపి చంపడానికి ప్రయత్నం చేసిన విషయం తెలిసిందే.దేవాలయంలో కొందరు ఉద్యోగులు అక్రమ సంబంధాలు వెలుగులోకి రావడం ఒక కుటుంభం ఆత్మహత్యా యత్నానికి పాల్పడిన విషయం తెలిసిందే.మహానంది దేవాలయంలో జరుగుతున్న దోపిడీని వెలుగులోకి తీసుకొచ్చే సీనియర్ పాత్రికేయుడు( మహానంది) నీ పూజారి బెద రించడం ఎంత వరకు సబబు.సదరు పాత్రికేయుడు పోలీస్ స్టేషన్ లో,దేవస్థానం ఈఓ దృష్టికి,పాత్రికేయ సంగాల దృష్టికి తీసుకొని వెళ్లినట్టు సమాచారం.మహానంది దేవస్థానంలో అడుగడుగునా దోపిడీ అరికట్టే నాథుడే కరువయ్యారు.

## మాన్యవర్ కాన్షిరాం బహుజన రాజకీయ యుద్ధ వీరుడు

**- బహుజన్ స్టూడెంట్స్ ఫెడరేషన్**



ఓయు (ప్రశ్న న్యూస్) బహుజన విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో కాన్షిరం 91వ జయంతి కార్యక్రమాన్ని ఆర్ట్స్ కాలేజ్ ఆవరణలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రొఫెసర్ అనిత, బహుజన్ స్టూడెంట్ జేఏసీ చైర్మన్, బిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వేల్పుల సంజయ్ మాట్లాడుతూ తెలంగాణలో బహుజన రాజకీయ యుద్ధం చేయాల్సిన అవసరం ఉందని జనాభా దామాషా ప్రకారం రాజకీయ వాటా దక్కకపోతే ఆ కులాలు అంతరించిపోతాయని కాన్సీరామ్ చెప్పిన విధానాన్ని సమాజంలోకి తీసుకెళ్లాలని, తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటికీ రాజకీయ వాటా దక్కని కులాలు చాలా దీనస్థితిలో ఉన్నాయని ఆ కులాలను చైతన్యం చేస్తూ రాజ్యాధికారం వైపు నడపాల్సిన బాధ్యత యువతపై ఉందని రాజ్యాధికారమే సర్వ సమస్యలకు పరిష్కారం అని ఆ దిశగా యువత పయనించాలని పిలుపునివ్వడమైనది. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు దరువు రమేష్ బీసీ విద్యార్థి నాయకుడు జాజుల లింగం గౌడ్, బహుజన నాయకులు లక్ష్మణ్ నాయక్ శివ, రమేష్ నాయక్, ప్రవీణ్ సంతోష్, ఆనంద్, సత్యం, శివశంకర్, శరత్, ఈశ్వర్, రాజు, నవీన్, తదితరులు పాల్గొన్నారు

## శివ కళ్యాణంపై ఆలయ అధికారుల శీత కన్ను

**- విశ్వహిందూ పరిషత్ నాయకులు : గడప కిషోర్ రావు**



**వేములవాడ,(ప్రశ్న న్యూస్)** దక్షిణ కాశీగా పేరుగాంచిన,ప్రముఖ శివక్షేత్రమైన శ్రీపార్వతీ రాజరాజేశ్వరస్వామి దేవస్థానంలో " శివ కళ్యాణం" పై ఆలయ అధికారులు శీత కన్ను ప్రదర్శిస్తున్నారని విశ్వహిందూ పరిషత్ నాయకులు గడప కిషోర్ రావు ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం శివరాత్రి జాతర తర్వాత వచ్చే పౌర్ణమి తర్వాత రోజున జరిగే "శ్రీ శివ కళ్యాణం"ప్రచారం లేక పోవడం,మామిడి తోరణాలు, అరటి చెట్లు ఏర్పాట్లు లేకపోవడం,ఇతర పనులు తూ..తూ..మంత్రంగా జరుగుతున్నాయన్నారు.సత్వరమే ఆలయ అధికారులు,ప్రభుత్వం మేల్కొని విస్తృత ప్రచార ఏర్పాట్లు చేసి,భక్తులకు వసతి సౌకర్యాలు,త్రాగునీరు,మజ్జిగ,ఉచిత ప్రసాద వితరణ,భక్తులు అందరూ కళ్యాణ వేడుకలను వీక్షించేందుకు ఎల్ఈడి స్క్రీన్ లను ఏర్పాటు చేయాలని, ప్రచార రథంతో పట్టణంతో పాటుగా పరిసర గ్రామాలలో విస్తృత ప్రచారం చేపట్టాలని,ప్రచార రథాన్ని వినియోగంలోకి తీసుకురావాలని విశ్వహిందూ పరిషత్ నాయకులు గడప కిషోర్ రావు డిమాండ్ చేశారు.

## భక్తుల పట్ల మర్యాదగా ప్రవర్తించాలి

**- ఆలయ ఈఓ : వినోద్ రెడ్డి**



**వేములవాడ,(ప్రశ్న న్యూస్)** వేములవాడ రాజన్న ఆలయ పరిసరాల్లోని కొబ్బరికాయలు కొట్టే స్థలాన్ని,బెల్లం దుకాణాన్ని ఈవో వినోద్ రెడ్డి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఈఓ మాట్లాడుతూ భక్తుల పట్ల మర్యాదగా ప్రవర్తించాలని, బెల్లం నాణ్యతతో ఉండాలని,బెల్లం దుకాణం,కొబ్బరికాయలు కొట్టే స్థలాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. ప్రతి ఒక్కరూ ఆలయ ప్రతిష్ట పెంచే విధంగా పనిచేయాలని సూచించారు.వారి వెంట ఏ ఈ ఓ లు శ్రావణ్ కుమార్, బ్రహ్మన్నగారి శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ కూరగాయల శ్రీనివాస్,తదితర ఆలయ సిబ్బంది ఉన్నారు.

## వైభవోపేతంగా శివకళ్యాణం మహోత్సవాలు

**- వేములవాడ రాజన్నాలయ ఈఓ : వినోద్ రెడ్డి**



**వేములవాడ,(ప్రశ్న న్యూస్)** దక్షిణ కాశీగా పేరు గాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి ఆలయంలో నేటి ఆదివారం నుండి ఐదు రోజుల పాటుగా వైభవోపేతంగా "శివ కళ్యాణం మహోత్సవం" నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి వినోద్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. భక్తులు అధికసంఖ్యలో హాజరై, స్వామివారి దివ్య కళ్యాణాన్ని తిలకించి,సేవలో తరించాలని, ఐదు రోజుల పాటూ ప్రత్యేక పూజా కార్యక్రమాలు, ఆలయ ఆవరణలో ప్రత్యేక వేదిక ఏర్పాటు చేసి శివ కళ్యాణం నిర్వహిస్తున్నట్లు,భక్తులకు అన్నిరకాల ఏర్పాట్లు చేయడం జరిగిందని ఈఓ వినోద్ రెడ్డి శనివారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ గుంటూరు

**- పాల్గొన్న ఎమ్మెల్యే గళ్ళా మాధవి**



**గుంటూరు (ప్రశ్న న్యూస్ )** పశ్చిమ నియోజకవర్గంలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆధ్వర్యంలో శనివారం గుంటూరు 42వ డివిజన్ జేకేసి కాలేజి వద్ద నుండి గుజ్జనగుండ్ల వరకు స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ గుంటూరు కార్యక్రమం పేరుతో విద్యార్థులు, ప్రజలతో ప్లాస్టిక్ నిషేధ అవగాహన భారీ ర్యాలీ నిర్వహించారు. ప్లాస్టిక్ తొలగిద్దాం - పర్యావరణాన్ని కాపాడుకుందా అంటూ నినదించారు. అనంతరం విద్యార్థులు, ప్రజలతో ఎమ్మెల్యే గళ్ళా మాధవి ప్రతిజ్ఞ చేయించారు. ఈ ర్యాలీలో ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్, కమిషనర్ పులి శ్రీనివాసులు, డిప్యూటీ మేయర్ సజిల, వేములపల్లి శ్రీ రాం ప్రసాద్ లు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం 38వ డివిజన్ స్తంభాలగరువు రిజర్వాయర్ నందు స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఖాళీ స్థలములు నందు పిచ్చి మొక్కలు తొలగించే కార్యక్రమం మరియు గుజ్జనగుండ్ల పాలిటెక్నిక్ ఉమెన్స్ కాలేజ్ వద్ద వెండింగ్ జోన్ ను కమిషనర్ పులి శ్రీనివాసులు, కార్పొరేటర్ మానం పద్మ శ్రీ తో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి చిరు వ్యాపారులకు గుర్తింపు కార్డులు అందజేసారు. అదేవిధంగా 33వ డివిజన్ సీతారామయ్య హై స్కూల్ పక్కన గల పీకలు వాగు నందు డివిజన్ అధ్యక్షులు పోపురి నరేంద్ర, ఉప్పుటూరి పేరయ్య మరియు స్థానిక నేతలతో కలిసి డిసిల్టేషన్ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూప్లాస్టిక్ రహిత ప్రాంతంగా గుంటూరు పశ్చిమ నియోజకవర్గంనారా చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు "స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ గుంటూరు" వైపు అడుగులు ముందుకు వేస్తున్నాము అని అన్నారు.

## భాజపా జిల్లా కౌన్సిల్ సభ్యులు జక్కుల తిరుపతి ఆధ్వర్యంలో ఘన సన్మానం

**- "భాజపా ఆత్మీయ సమ్మేళనం" ను జయప్రదం చేయాలి**

**- భాజపా కౌన్సిల్ సభ్యులు బీ జక్కుల తిరుపతి**



**వేములవాడ,(ప్రశ్న న్యూస్)** రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ పట్టణంలోని భీమేశ్వర గార్డెన్ లో భారతీయ జనతా పార్టీ జిల్లా కౌన్సిల్ సభ్యులు జక్కుల తిరుపతి ఆధ్వర్యంలో భాజపా జిల్లా సీనియర్ నాయకులు ప్రతాప రామకృష్ణ,నూతన రాజన్న సిరిసిల్ల జిల్లా భాజపా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి లను శనివారం వేములవాడ రూరల్ మండల భాజపా సీనియర్ నాయకులు, కార్యకర్తలతో కలసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జక్కుల తిరుపతి మాట్లాడుతూ రానున్న రోజుల్లో పార్టీ బలోపేతానికి మీ సహకారంతో శక్తికి మించి పనిచేస్తామని,ఆదివారం సిరిసిల్ల పట్టణంలో జరగబోయే "బీజేపీ ఆత్మీయ సమ్మేళనం" కార్యక్రమానికి కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి,కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ హాజరువుతున్నారని, ఈ నేపథ్యంలో వేములవాడ రూరల్ మండల బీజేపీ శ్రేణులు ప్రతీ గ్రామం నుండి అధికసంఖ్యలో హాజరై ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో బీజేపీ వేములవాడ రూరల్ మండల సీనియర్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీసీ నినాదాన్ని విస్తృతం చేసే దిశగా కృషి చేస్తా

**- జాతీయ బీసీ యువజన సంఘం నూతన రాష్ట్ర అధ్యక్షులు : దండు వినోద్**

**- జాతీయ బీసీ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా దండు వినోద్ నియామకం**



**వేములవాడ,(ప్రశ్న న్యూస్)** జాతీయ బీసీ సంఘంలోని ప్రధాన విభాగమైన "యువజన" సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ పట్టణానికి చెందిన దండు వినోద్ ను నియమిస్తూ బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ ఎంపీ ఆర్.కృష్ణయ్య సూచన మేరకు తెలంగాణ బీ.సీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గవ్వల భరత్ కుమార్ నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా భరత్ కుమార్ మాట్లాడుతూ వినోద్ గతంలో రాజన్న సిరిసిల్ల జిల్లా యువజన విభాగం అధ్యక్షుడిగా కొనసాగిన సమయంలో గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు సంఘం కమిటీలు వేసి బీ.సీ యువకులకు సంఘం పట్ల అవగాహన కల్పించి బీసీ వాదాన్ని పటిష్ఠం చేయడంలో తీవ్రంగా శ్రమించాడని, దీంతో ఆయన సేవలను గుర్తించిన యువజన సంఘం రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. రాబోయే రోజుల్లోనూ వినోద్ రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో కమిటీలు వేసి రాష్ట్రమంతా బీసీ వాదాన్ని పటిష్టం చేయాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపాడు. అనంతరం వినోద్ మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో రాష్ట్ర అధ్యక్షుడిగా తన నియామకానికి కృషి చేసిన గవ్వల భరత్ కుమార్,ఆర్ కృష్ణయ్యలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని,తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీ నినాదాన్ని విస్తృతం చేసేందుకు కృషి చేస్తానని వెల్లడించారు.

## రానున్న ఎన్నికల్లో భాజపా గెలుపే లక్ష్యంగా పని చేయాలి

**- కేంద్రమంత్రి బండి సంజయ్ "ఆత్మీయ సమ్మేళనం"కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి**

**- భాజపా వేములవాడ పట్టణాధ్యక్షులు : రాపెల్లి శ్రీధర్**



**వేములవాడ,(ప్రశ్న న్యూస్)** వేములవాడ పట్టణంలోని భీమేశ్వర గార్డెన్ లో వేములవాడ పట్టణ భాజపా అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివారం జిల్లా కేంద్రంలో నిర్వహించే కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ "ఆత్మీయ సమ్మేళనం" కార్యక్రమానికి భాజపా శ్రేణులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని,రానున్న ఎన్నికల్లో భాజపా గెలుపే లక్ష్యంగా శ్రేణులందరూ సమన్వయంతో సమిష్టిగా పని చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో భాజపా నాయకులు వివేక్ రెడ్డి,రాజ్ కుమార్,శ్రీనివాస్,హన్మాండ్లు, మనోజ్,కృష్ణ,సాయి,యశ్వంత్ ,మోక్షిత్,కిరణ్,అన్ని బూత్ ల అధ్యక్షులు,కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# జీతాలు ఇవ్వండి బాబోయ్

## - సెక్యూరిటీ గార్డుల గగ్గోలు




మచిలీపట్నం(ప్రశ్న న్యూస్)స్థానిక పట్టణంలోని మెడికల్ కళాశాల, ప్రభుత్వ వైద్యశాలలో పనిచేసే సెక్యూరిటీ గార్డులకు గత ఆరు నెలలుగా జీతాలు ఇవ్వటం లేదు. ఈ విషయమై ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా(టియుసిఐ) దృష్టికి వచ్చింది. ఈ మేరకు టియుసిఐ రాష్ట్ర అధ్యక్షులు మరీదు ప్రసాద్ బాబు తక్షణమే సంబంధిత సెక్యూరిటీ గార్డులకు బకాయిపడిన జీతాలు చెల్లించాలని శనివారం ప్రకటనలో డిమాండ్ చేశారు. కార్తికేయ సెక్యూరిటీ ఏజెన్సీ ఆధ్వర్యంలో మచిలీపట్నంలోని ప్రభుత్వ ఆసుపత్రి, ప్రభుత్వ మెడికల్ కళాశాలలో సుమారు 50 మంది పైగా సెక్యూరిటీ గార్డులు పనిచేస్తున్నారు. వీరికి గత ఆరు నెలలుగా జీతాలు అందడం లేదు. వీరి కుటుంబ పోషణ దినదిన ఘనంగా తయారైంది. అందరూ నిరుపేద కుటుంబాలకు చెందిన వారే. ఇంటి అద్దె, పిల్లల పోషణ, కుటుంబంలో రోజువారి ఖర్చులు, వృద్ధులకు మందులు పలు సమస్యలతో సతమతమవుతూ కుటుంబ పోషణ భారంగా తయారైంది. అందువల్ల వారికి తక్షణమే సెక్యూరిటీ ఏజెన్సీ యాజమాన్యం జీతాలు చెల్లించాలని టియుసిఐ డిమాండ్ చేస్తుంది. ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ అధికారులు, మెడికల కళాశాల ప్రిన్సిపల్ వీరిజీతాల అంశంపై దృష్టిలో పెట్టాలని యూనియన్ కోరుతుంది. లేదంటే జిల్లా ఉన్నతాధికారులకు చేయవలసి ఉంటుందని, జీతాల కోసం ప్రత్యక్షంగా ఆందోళనకు దిగవలసిన పరిస్థితికి ఏజెన్సీ యాజమాన్యమే బాధ్యులు తారని ఒక ప్రకటనలో తెలిపారు.

# నగిరి కావునూరు ఎంపీటీసీ విజేశ్‌ని పరామర్శించిన :మాజీ మంత్రి రోజా



**నింద్ర (ప్రశ్న న్యూస్)** మండలం కావునూరు నందు ఎంపీటీసీ విజేష్ ఇటీవల కాలంలో బైక్ యాక్సిడెంట్ అవ్వటం తో కాలు వీరికి హాస్పిటల్లో చికిత్స పొంది విశ్రాంతి తీసుకుంటున్న విశేష్ ని పరామర్శించి ఆరోగ్య పరిస్థితినీ మాజీ మంత్రి రోజా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండలం వైఎస్ఆర్సి పార్టీ ప్రజా ప్రతినిధులు స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్రిప్టో కరెన్సీ బిట్‌కాయిన్

# నకిలీ వెబ్‌సైట్‌లు ఆన్‌లైన్ భారీ మోసాలు

- మొన్న జగిత్యాలలో 70 లక్షలు మోసం
- నిన్న సూర్యాపేటలో నిండు ప్రాణం తీసుకున్న క్రిప్టో కరెన్సీ బాధితుడు
- నేడు కేరళలో 100 కోట్ల మోసం
- రూ.కోట్లు కోల్పోతున్న బాధితులు
- మానసిక ఒత్తిడితో ఆత్మహత్యలు
- రోడ్డు పాలవుతున్న కుటుంబాలు
- ఆన్‌లైన్ వ్యాపారాలపై జాగ్రత్త అంటున్న నిపుణులు







**హైదరాబాద్(ప్రశ్న న్యూస్)** రాత్రికి రాత్రే కోటీశ్వరులు కావాలనే అత్యాశ అనర్థానికి చేటు. ఇది అనాదిగా ఉన్న సామెత.అయితే కోట్లాది మందిలో ఎప్పుడో ఎక్కడో లక్కుతోనో, లాటరీ ద్వారానో ఒకరిద్దరూ మాత్రమే రాత్రికి రాత్రే కోటీశ్వరులు అవుతారు. దివాళా తీసిన వారు కోకొల్లలు. అదేవిధంగా క్రిప్టోకరెన్సీ లాంటి ఆన్‌లైన్ ట్రేడింగ్ చేసి ఒకరిద్దరూ స్వల్పకాలంలో ధనవంతులు కాగా అలాంటి వాటిలో అత్యాశపరులు డబ్బులు పెట్టి చాలా మంది కోట్లు నష్టపోతున్నారు.కుటుంబాలు రోడ్డు పాలవుతున్నాయి.

## దేశంలోని 60 చోట్ల సీబీఐ దాడులు

ఓ గ్యారంటీలేదు. ప్రభుత్వాల మద్దతు లేదు. బ్యాంకుల సపోర్ట్ లేదు. కనిపించవు కానీ కాసులు కురిపిస్తాయి. డబ్బులు ఉన్నట్లే అనిపిస్తాయి కానీ ఉండవు. చేత్తో తాకలేము, పర్సులో పెట్టుకోలేము. ఒక్క కాయిన్ సంపాదిస్తే, సాధిస్తే లైఫ్ సెటిల్,అంతే కన్ఫ్యూజింగ్ గా ఉన్నా క్రిప్టో కరెన్సీ అంటే ఇదే. క్రిప్టో వరల్డ్ లో సరికొత్త రికార్డులు క్రియేట్ చేస్తోంది. అన్ని రికార్డులను చెరిపేసి దూసుకెళుతోంది. ఈ నేపథ్యంలోనే అనుమానం వచ్చిన సీబీఐ రంగంలోకి దిగింది. దీని వెనుక జరుగుతున్న అసలు మోసాన్ని బట్టబయలు చేసింది. క్రిప్టోకరెన్సీ మోసానికి సంబంధించిన కేసుల్లో దేశవ్యాప్తంగా 60 చోట్ల సీబీఐ దాడులు చేసింది. ఢిల్లీ, పూణే, చండీగఢ్, నాందేడ్, కొల్హాపూర్, బెంగళూరు సహా దేశవ్యాప్తంగా ప్రధాన నగరాల్లో ఈ దాడులు జరుగుతున్నాయి. నకిలీ వెబ్‌సైట్‌లు మరియు ఆన్‌లైన్ మోసం ద్వారా ఈ స్కామ్ జరిగినట్లు సీబీఐ గుర్తించింది. ఇందులో నిందితులు ప్రధాన క్రిప్టో ఎక్స్‌చేంజ్ వెబ్‌సైట్‌లను అనుకరించడం ద్వారా ప్రజలను మోసం చేసినట్లు నిర్ధారించారు.ఈ క్రిప్టోకరెన్సీ స్కామ్ 2015లో ప్రారంభమైంది. అమిత్ భరద్వాజ్ (మరణించిన వ్యక్తి), అజయ్ భరద్వాజ్, వారి ఏజెంట్లు దీనిని నిర్వహించారు. ఈ వ్యక్తులు గెయిన్‌బిట్‌కాయిన్ పేరుతో అనేక ఇతర పేర్లతో వెబ్‌సైట్‌లను సృష్టించారు. పోంజీ పథకం కింద ప్రజలను క్రిప్టోకరెన్సీలో పెట్టుబడి పెట్టేలా చేశారు. ఈ వెబ్‌సైట్‌లన్నీ వేరియబుల్ టెక్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా నిర్వహించినట్లు సీబీఐ అధికారులు నిర్ధారణకు వచ్చారు.క్రిప్టోకరెన్సీ మోసానికి పాల్పడిన అమిత్ భరద్వాజ్ (మరణించిన), అజయ్ భరద్వాజ్, ఈ పథకంలో 18 నెలల పాటు బిట్‌కాయిన్‌లో పెట్టుబడి పెట్టమని పెట్టుబడిదారులను కోరారు. దానికి ప్రతిగా వారు 10 శాతం రాబడిని ఇస్తామని హామీ ఇచ్చారు. పెట్టుబడిదారులు ఎక్స్ఛేంజీల నుండి బిట్‌కాయిన్‌ను కొనుగోలు చేయమని, క్లౌడ్ మైనింగ్ కాంట్రాక్టుల ద్వారా గెయిన్‌బిట్‌కాయిన్‌తో పెట్టుబడి పెట్టమని ప్రోత్సహించారు.

## క్రిప్టోకరెన్సీ స్కామ్‌లు అంటే ఏమిటి?

క్రిప్టో-కరెన్సీలకు సంబంధించిన చట్టపరమైన చటాన్ని ఇంకా రూపొందించలేదు. వర్చువల్ కరెన్సీతో వ్యవహరించడానికి ఆర్‌బిఐ ఏ సంస్థ/కంపెనీకి ఎటువంటి లైసెన్స్/అధికారం ఇవ్వలేదు. చట్టపరమైన చట్రాన్ని కలిగి లేనప్పుడు, బిట్‌కాయిన్‌ల వంటి వర్చువల్ కరెన్సీలతో వ్యవహరించడం పౌరులకు మంచిది కాదు. ఈ కరెన్సీలను సాధారణంగా డార్క్ వెబ్ లేదా దాచిన వెబ్‌లో పనిచేసే నేరస్థులు ఉపయోగిస్తారు. చట్టపరమైన, విశ్వసనీయ వ్యాపారాలు సాధారణంగా బిట్‌కాయిన్‌లను ఉపయోగించవు. అందువల్ల, బిట్‌కాయిన్‌లలో వ్యాపార లావాదేవీల కోసం ఏదైనా అభ్యర్థనను అనుమానాస్పదంగా పరిగణించి నివారించాలి. వివిధ పోర్టల్‌ల నుండి బిట్‌కాయిన్‌లు మరియు ఇతర క్రిప్టో కరెన్సీలలో వ్యాపారం చేసే వ్యక్తులు, బిట్‌కాయిన్‌లను విక్రయించేటప్పుడు మరియు కొనుగోలు చేసేటప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలి ఎందుకంటే క్రిప్టో కరెన్సీలను కొనుగోలు చేయడానికి మరియు విక్రయించడానికి నకిలీ గుర్తింపులను పంపడం ద్వారా మిమ్మల్ని మోసం చేయడానికి మోసగాళ్ళు ప్రతిచోటా దాగి ఉన్నారు.

## మీరు బాధితురాలి అయితే వెంటనే ఈ క్రింది సమాచారాన్ని సేకరించండి:

**బిట్‌కాయిన్ చిరునామా.**
**ఇందులో ఉన్న బిట్‌కాయిన్ మొత్తం.**
**బిట్‌కాయిన్‌ల కొనుగోలు/అమ్మకం జరిగిన వారి చిరునామా.**
**సంఘటన నివేదన**

## సైబర్ మోసాన్ని ఎలా & ఎక్కడ నివేదించాలి.?

సాక్ష్యం యొక్క స్పష్టంగా కనిపించే స్క్రీన్‌షాట్ తీసుకోండి. ఆరోపించిన వ్యక్తి/వెబ్‌సైట్‌ను మీరు ఎలా సంప్రదించారో మరియు ఆ తర్వాత జరిగిన మోసాన్ని వివరించే ఫిర్యాదు యొక్క సంక్షిప్త వాస్తవాలు. వెంటనే సమీపంలోని పోలీస్ స్టేషన్/సైబర్ సెల్‌ను సందర్శించండి. సైబర్ క్రైమ్ ఫిర్యాదులను ఆన్‌లైన్‌లో నివేదించడానికి, నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్‌ను సందర్శించండి. ఈ పోర్టల్‌నుhttps://cybercrime.gov.in వద్ద యాక్సెస్ చేయవచ్చు . ఈ పోర్టల్‌లో రెండు విభాగాలు ఉన్నాయి. ఒక విభాగం మహిళలు మరియు పిల్లలకు సంబంధించిన నేరాలను నివేదించడం

(ఇక్కడ నివేదికలను అనామకంగా కూడా దాఖలు చేయవచ్చు). మరొక విభాగం ఇతర రకాల సైబర్ నేరాలను నివేదించడం. T4C అంటే తెలంగాణ సైబర్ క్రైమ్స్ కో-ఆర్డినేషన్ సెంటర్‌కు అనుసంధానించబడిన హెల్ప్‌లైన్ నంబర్ 1930 ను డయల్ చేయడం ద్వారా ఆఫ్‌లైన్ ద్వారా కూడా ఫిర్యాదు దాఖలు చేయవచ్చు, దీని నుండి అధీకృత సిబ్బంది బాధితుడి బ్యాంకు ఖాతాలోని మొత్తాన్ని ఫ్రీజ్ చేయడం/ నిలిపివేయడంలో బాధితుడికి మార్గనిర్దేశం చేస్తారు.

# పారిశుద్ధ్యం, స్వచ్ఛత పట్ల ప్రజల్లో మార్పు రావాలి

- ప్రజల్లో చైతన్యం కోసం మంగళగిరి నియోజకవర్గంలో డోర్ టూ డోర్ ప్రచారం
- స్వచ్ఛతలో మంగళగిరిని ఆదర్శ కార్పోరేషన్ గా తీర్చిదిద్దుతాం.
- ఎకో పార్క్ లో స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి లోకేష్
- పార్క్ లో చెత్తను శుభ్రం చేసిన మంత్రి - పారిశుధ్య కార్మికుడితో ముఖాముఖి, ఘనంగా సత్కరించిన మంత్రి



**మంగళగిరి (ప్రశ్న న్యూస్)** పారిశుద్ధ్యం, పరిసరాల పరిశుభ్రత పట్ల ప్రజల్లో మార్పు రావాల్సిన అవసరం ఉందని, ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు మంగళగిరి నియోజకవర్గంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా మంగళగిరి ఎయిమ్స్ సమీపంలోని ఎకో పార్క్ లో నిర్వహించిన స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. పార్క్ లో చెత్తను శుభ్రంచేసి స్వయంగా చెత్తకుండీలో వేశారు.

## పారిశుద్ధ్య కార్మికుడితో మంత్రి ముఖాముఖి

స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ్య కార్మికుడు ఎమ్.నాగార్జునతో మంత్రి లోకేష్ ముఖాముఖి నిర్వహించారు. అతని యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఏ ఊరు, ఎక్కడ పనిచేస్తున్నారని మంత్రి ప్రశ్నించగా తాను మంగళగిరి 16వ వార్డులో నివాసం ఉంటున్నానని, 15 ఏళ్ల నుంచి పారిశుద్ధ్య కార్మికుడిగా పనిచేస్తున్నాని అతడు తెలిపాడు. ఎంతమంది పిల్లలు, ఎక్కడ చదువుతున్నారని అడగగా తనకు ఇద్దరు పిల్లలు ఉన్నారని అమ్మాయి పదో తరగతి, అబ్బాయి తొమ్మిదో తరగతి చదువుతున్నారని, ఇద్దరినీ ప్రభుత్వ మున్సిపల్ పాఠశాలలో చదివిస్తున్నానని చెప్పాడు. ప్రభుత్వ పాఠశాలలో చదువు బాగుందని, మధ్యాహ్న భోజనం కూడా బాగా పెడుతున్నారని చెప్పాడు. మంత్రి స్పందిస్తూ ప్రభుత్వ పాఠశాలలను ఇంకా మెరుగుపర్చాల్సి ఉందని, మధ్యాహ్న భోజన పథకంలో మెనూ కూడా మార్చామని ఈ సందర్భంగా చెప్పారు. పారిశుద్ధ్య నిర్వహణకు అవసరమైన సామాగ్రి ఏవిధంగా ఉందని, చెత్తకుండీలు ఉన్నాయా అని అడగగా అని చేతికి వేసుకునే గ్లోవ్స్ మరింత మందంగా ఉండాలని సూచించాడు. ఎకో పార్క్ లో ఇంకా ఏమేం చేస్తే బాగుంటుందని మంత్రి అడగగా, ప్రతి ఆదివారం పిల్లలు పెద్దఎత్తున పార్క్ కు వస్తున్నారని, వాకర్స్ ఆనందంగా ఉన్నారని సమాధానం ఇచ్చాడు. పిల్లలు బాగా చదవాలని, వారు ఎదిగేలోగా మంగళగిరి బాగా అభివృద్ధి చెందాలని మంత్రి ఆకాంక్షించారు.

## స్వచ్ఛత పట్ల ప్రజల్లో మార్పు తీసుకురావాలి



పారిశుద్ధ కార్మికులు ప్రజలంతా నిద్రకు ఉపక్రమించి తర్వాత వారు మేల్కొని పరిసరాలను పరిశుభ్రంగా మారుస్తారని మంత్రి ప్రశంసించారు. మంగళగిని పరిశుభ్రంగా మార్చారని కొనియాడారు. మంగళగిరి ఎకో పార్క్ బాగుందని, మరింతగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. పారిశుద్ధ్యం, పరిశుభ్రత పట్ల ప్రజల్లో మార్పు రావాలి. అందుకే కూటమి ప్రభుత్వం ప్రతి నెల 3వ శనివారం స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహిస్తోంది. స్వచ్ఛతలో మంగళగిరిని ఆదర్శ కార్పోరేషన్ గా తీర్చిదిద్దుతాం. అందుకు కావాల్సిన చర్యలు చేపడతాం. ప్రజలకు కూడా బాధ్యత పెడితే పారిశుద్ధ్య కార్మికుల కష్టాలు తెలుస్తాయి. అప్పుడు రోడ్లపై ఇష్టానుసారంగా చెత్త వేయరు. ఇతర దేశాలకు వెళ్లినప్పుడు ఎక్కడా చెత్తవేయం. ఇక్కడ మాత్రమే ఇష్టానుసారంగా వ్యవహరిస్తాం. మన ఆరోగ్యాన్ని మనమే కాపాడుకోవాలి. మంగళగిరిలో భూగర్భ డ్రైనేజీ, అండర్ వాటర్, గ్యాస్, పవర్ అందుబాటులోకి వస్తే చాలా వరకు సమస్యలు తీరిపోతాయి. చెరువుల ఆధునీకరణకు దాదాపు రూ.3కోట్లు వెచ్చిస్తున్నాం. పారిశుద్ధ్యం నిర్వహణలో మంగళగిరిని నెం.1 నిలబెడతామని అన్నారు.ముఖాముఖి అనంతరం పారిశుద్ధ్య కార్మికుడు నాగార్జునను మంత్రి శాలువాతో ఘనంగా సత్కరించారు. అంతకుముందు ఎకో పార్క్ లో వాకింగ్ చేసే మంగళగిరివాసులకు సొంత నిధులు రూ.5 లక్షలు వెచ్చించి ఉచిత ప్రవేశం కల్పించిన మంత్రి నారా లోకేష్ ను నేచర్ వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి-తాడేపల్లి మున్సిపల్ కార్పోరేషన్ అధికారులు పాల్గొన్నారు.

# వారపు సంతల్లో నిల్వ మాంసం అమ్మకాలు

**- పలు వ్యాధుల బారిన పడుతున్న ప్రజలు**
**- చోద్యం చూస్తున్న అధికారులు - ముడుపుల లేక నిర్లక్ష్యమా**



**అల్లూరి (ప్రశ్న న్యూస్)** హుకుంపేట వారపు సంతలో అక్రమ పశు మాంసల అమ్మకాలు తారస్థాయికి చేరాయి. ఈ మాంసాలు తిని అనేకమంది పలు వ్యాధులు బారిన పడి పలు సమస్యలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వ్యాధులు బారిన పడడమే కాదు గతంలో అనేకమంది తీవ్ర అస్వస్థతకు గురై ప్రాణాల మీదకు తెచ్చుకున్న ఘటనలు గతంలో అనేకం ఉన్నాయి. ఈ సమస్యలు ఏర్పడడానికి గల ముఖ్య కారణం అధికారులు నిర్లక్ష్యమే, ఎందుకంటే ఈ పశు మాంసాలు అమ్ముతున్న వారు ఆరోగ్యంగా ఉన్న వాటిని కభేలాలుగా చేసి అమ్ముతున్నారా లేదా అనారోగ్యం బారిన పడినవి అమ్ముతున్నారా అనేది నేరుగా వచ్చి పరిశీలించాలి. అంతకన్నా ముఖ్యమైన విషయం ఏమిటంటే వాటిని కబేలాలుగా చేసే ముందే అవి సంపూర్ణ ఆరోగ్యంగా ఉన్నాయా లేవా అనేది గుర్తించి అధికారులు ఆమోదించినట్టు ముద్ర గుర్తించాలి ఆ ముద్రలు వేసిన తర్వాతే వాటిని కబేలాలు చేసి అమ్మాలి కానీ నేడు అధికారులు వాటిపై దృష్టి సారించట్లేదు అంటే వారి విధులు పూర్తిస్థాయిలో నిర్వహించడం లేదు. కేవలం పశువులు మాత్రమే కాదు ఈ కబేలాలు చేసే మేకలు కోళ్లు వంటివి వాటిని కూడా సర్టిపై చేయాలి అంటే అవి సంపూర్ణ ఆరోగ్యంగా ఉన్నాయా లేదా అనేది చూడాలి కానీ నేడు ఆ జాడ హుకుంపేట వారపు సంత మాత్రమే కాదు ఏజెన్సీలో ఎక్కడ కనిపించడం లేదు. దీన్నిబట్టి చూస్తే గిరిజనుల ఆరోగ్యం, వారి ప్రాణాలపై సంబంధిత అధికారులు ఎంత హేలనగా చూస్తున్నారనేది కనిపిస్తుంది. అయ్యా జిల్లా అధికారులు నేరుగా వారపు సంతల్లో అక్రమ పశు మాంసాల వ్యాపారాలు జరుగుతున్నాయి దీనివలన ప్రజల అనారోగ్యం బారిన పడుతున్నారు అనేది నేరుగా కనిపిస్తుంది సంబంధిత అధికారులు మా జీతాలు మాకు వస్తున్నాయిలే ప్రజలు అనారోగ్యం పాలైతే మాకేంటి ప్రాణాలు పోతే మాకేంటి అనేలా వ్యవహరిస్తున్నారనేది కూడా కనిపిస్తుంది కనుక తక్షణమే తమరైన ఈ సమస్యపై దృష్టి సారించి ఈ అక్రమ వ్యాపారాలు అడ్డుకట్ట వేసి చట్టపరమైన చర్యలు తీసుకొని గిరిజనుల ప్రాణాలు కాపాడాలని పలువురు కోరుతున్నారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588